ANDHRA BHOOMI Phone: Editorial — 74088 Office — 72244
SECUNDERABAD ANDHRA PRADESH

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం * * Regd. A-309

BHARAT BRAND
BBT
Phenyle, Essence of Phenyle & White Phenyle
Manufactured by
BHARAT CHEMICAL & DRUG HOUSE
Hayatpol, State Talkies Road, Hyderabad-2 A. P.

కొనండి 10 11 పొందండి
Zenith SPECIAL BLADES
జనిత్ బ్లేడ్లు
బహుమతుల సరకు వున్నంత వరకు

111344

సంపుటి 6 ; సంచిక 89 ★ సికిందరాబాద్ 30-12-1965 గురువారం ★ 6 పేజీలు : 7 పైసలు

ఆవడిలో తయారైన తొలి టాంకు దేశానికి సమర్పణ

ఫ్యాక్టరీ అధికారులు సిబ్బందికి రక్షణ మంత్రి ప్రశంసలు

మద్రాసు, డిసెంబరు 29 (యు.ఎన్ ఐ)

ఆవడి భారీ వాహనాల ఫ్యాక్టరీనుండి తొలిటాంకు నేడు విడుదలైనది. రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్, రక్షణ ఉత్పత్తులశాఖ మంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్ ఈ సందర్భంలో ఏర్పాటైన ఉత్సవంలో పాల్గొన్నారు.

టాంకు మంచివేగంతో ఫ్యాక్టరీ ఆఫీసు భవనాలముందున్న ఆవరణలోకి వచ్చినది. అక్కడ లాంఛనాలు పూర్తి అగాగానే ఎదురుగాఉన్న రోడ్డుపైకి వెళ్ళి తన యుద్ధశక్తిని ప్రదర్శించినది.

ఈవిజయాన్ని సాధించడానికి బాధ్యులైన అధికారులు. ఇతరసిబ్బందిని చవాన్ ప్రభృతులు ప్రశంసించారు. సాధారణంగా టాంకును డిజైన్ చేసినప్పటినుండి దాని నిర్మాణం పూర్తి చేయడానికి ఐదునుండి ఏడు సంవత్సరాలు పడుతుంది. కాని ఆవడి ఫ్యాక్టరీ ఇంజనీర్లు మూడున్నర సంవత్సరాలలో తొలిటాంకును దేశానికి సమర్పించారు.

ఈఫ్యాక్టరీని శంకుస్థాపనచేసినరోజున మూడున్నర సంవత్సరాలలో తొలిటాంకు ఫ్యాక్టరీనుండి బయటికురాగలదని తమకిచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడం ఎంతైనా సంతృప్తికరమైన విషయమని చవాన్ అన్నారు. తమ మధ్యరకంటాంకు భారత రక్షణ వ్యవస్థలో భాగంగా చిరకాలం ఉండిపోగలదని చవాన్ దృఢ విశ్వాసాన్ని ప్రకటించారు.

ఎన్నో పరికరాలు ఫ్యాక్టరీలో తయారుచేసి ఎంతో విదేశీమారక ద్రవ్యాన్ని ఆదాచేశారని శ్రీ ఎ.ఎమ్. థామస్ తెలిపారు.

ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ సిబ్బంది తరఫున 25 వేల రూపాయలు జవాన్లకు సంక్షేమనిధికి విశాఖలో ఇచ్చారు.



శ్రీకాకుళం జిల్లా పరిషత్ భవనానికి ఈ నెల 20వ తేదీనాడు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

శాస్త్రి-అయూబ్ చర్చలు ఫలించగలవని పాటిల్ ఆశాభావం

బొంబాయి డిసెంబరు 29 (ఎ టి ఐ)

తాష్కెంట్ చర్చలు భారత-పాకిస్తాన్ల మధ్య సంబంధాలు మెరుగుపడటానికి దోహదంచేసే అవకాశాలెక్కువగా ఉన్నాయని కేంద్ర రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ అన్నారు.

ఉభయదేశాల అభివృద్ధికి పరస్పరం స్నేహసహకారాలు అవసరం కాబట్టి సమావేశంఫలితాన్ని కాంక్షించాలని ఆయన అన్నారు.

1947లో "కృత్రిమ విభజన"వల్ల దెబ్బతిన్న ఉపఖండం మన స్థిరత్వం పునరుద్ధరణకోసం ఉభయదేశాల మధ్య సన్నిహిత సంబంధాల నేర్పరచడానికి అనేక మార్గాలున్నాయని కూడా ఆయన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అన్నారు.

కాశ్మీర్ లో శాంతిసమస్య సూక్ష్మాన్ని వక్రీకరించయ్యడాన్ని సమర్థించడం, తేలికమతప్రాతిపదికపై కాశ్మీర్ ను పాకిస్తాన్‌కు కట్టబెట్టాలనడం నిరాశాకరమని ప్రపంచ రాజ్యాలు అవగాహన చేసుకున్నాయని, ఇండియా తన రక్షణ, భద్రతకు భంగం వాటిల్లకుండే ఎట్టి అభివృద్ధినైనా ఆగీకరించదన్న విషయం పాకిస్తాన్ గ్రహించినట్లయితే భారత, పాక్ విభేదాలు పరిష్కారంకావడంలో ఇబ్బంది ఏమీ ఉండదు అని ఆయన అన్నారు.

టెలివిజన్ ద్వారా ట్రాఫిక్ ఏర్పాట్లు

మద్రాస్, డిసెంబర్ 29 (యు.ఎన్.ఐ)

కుంభమేలా సందర్భంగా ప్రయాగలో ఆలిండియా రేడియో టెలివిజన్ యూనిట్ జనవరి 21 నుండి ట్రాఫిక్ కంట్రోలు ఏర్పాట్లలో తోడ్పడగలదని కేంద్ర సమాచార ప్రసారశాఖ ఉపమంత్రిప్రకటించారు. టెలివిజన్ లక్షానిటీ కాలుగుడ్ల సుల జనసమ్మర్థాన్ని కనిపెట్టి, ప్రజలకు పలానావైపువెళ్లవెద్దని హెచ్చరికలు చేస్తుంది.

అంగోలాలో 70 వేల మంది పోర్చుగీస్ సైనికులుఉన్నట్టు వెల్లడి

ఆల్జీర్స్, డిసెంబర్ 29 (ఎ.ఎఫ్.పి)

అంగోలాలోని పోర్చుగీస్ సైనికుల సంఖ్య 70 వేలవరకు ఉంటుందని అంగోలా ప్రవాస ప్రభుత్వం నేడు ప్రకటించినది.

పోర్చుగీస్ సైన్యానికి టాంకులు, భారీ ఫిరంగులు, అధునాతనమైన విమానాలు, బాంబర్లు, "నపామ్" బాంబులు సమ్మోహిశాస్త్రాలుకూడా ఉన్నాయి.

గత నవంబర్ నెల 15వ తేదీన పోర్చుగీస్ సైనికులు 80 మంది అంగోలా జాతీయవాదులను బహిరంగంగా ఉరితీసినట్టు ప్రవాస ప్రభుత్వ పత్రికలో ప్రకటించారు.

కచార్ జిల్లాలో నాగా విద్రోహుల, భద్రతా దళాల సంఘర్షణ

పెక్కుమంది నాగాలు మరణించిన సూచన

షిల్లాంగ్, డిసెంబరు 29 (పిటిఐ)

అస్సాంరాష్ట్రంలోని కచార్ జిల్లాలో నిన్నటి మధ్యాహ్నం, నాగావిద్రోహులకు, భారతీయ భద్రతాదళాలకుమధ్య జరిగిన భారీ సంఘర్షణలో, నాగా విద్రోహులు యెక్కువమంది మరణించినట్టు తెలుస్తూంది.

అభిజ్ఞవర్గాలకుచెందిన ఒకవ్యక్తి నేడు ఈ సమాచారం ఇక్కడ చెల్లడిస్తూ నేటి ఉదయంవరకు సంఘర్షణ కొనసాగినట్టు చెప్పారు.

ఈ సంఘర్షణకు సంబంధించిన వివరాలు, మరణించినవారి సంఖ్య వెంటనే లభ్యంకాలేదు.

రొడీషియాకు అమెరికా నుండి పెట్రోలియం సరఫరాల నిలిపివేత

వాషింగ్టన్, డిసెంబర్ 29 (రాయిటర్)

రొడీషియాకు పెట్రోలియం సరఫరాలను అమెరికా నిన్నటి నుండి నిలిపివేసింది.

ప్రధాని శాస్త్రితో మంత్రి సుబ్రహ్మణ్యం చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 (పి. టి. ఐ.)

కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రిని కలుసుకుని అమెరికా సర్వటన ఫలితాలను గురించి వివరించారు.

టాంకు దేశానికి సమర్పణ

పోలీసు లాఠీచార్జివల్ల 84 మంది శరణార్థులకు గాయాలు

జమ్మూ, డిసెంబర్ 29 (పి. టి. ఐ)

ఇక్కడికి 80 మైళ్ల దూరంలోకల ముత్తీ శరణార్థి శిబిరంలో పోలీసులు నిన్న లాఠీచార్జి జరపగా 84 మంది గాయపడ్డారని తెలుస్తున్నది.

నేడు శిబిరాన్ని సందర్శించిన పత్రికా విలేకరులకు పోలీసుల దెబ్బలవల్ల గాయపడ్డవారిలో పిల్లలు ముసలివారు గర్భిణిస్త్రీలు కూడా ఉన్నారని శిబిర వాసులు చెప్పారు.

పోలీసు దౌర్జన్యంగురించి శరణార్థులు ఫిర్యాదు చేశారు.

ఉక్కు శిరస్త్రాణాలు ధరించిన పోలీసులు శిబిరంలో కాపలా ఉన్నారు.

శిబిరంలోని కొంతమందిని మరో చోటికి తరలించడానికి యత్నించగా గొడవ ప్రారంభమైనది.

ఇది ఇలాఉండగా నిన్నటి పోలీసు అత్యాచారాలపై న్యాయవిచారణ జరపాలని జమ్మూకాశ్మీర్ జనసంఘ నాయకుడు ప్రేమ్‌నాథ్ డోగ్రా కోరారు.

అన్నిరంగాలలోనూ పాకిస్తాన్ అతిక్రమణ కొనసాగింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 (పి. టి. ఐ)

మెంధార్, నౌషేరా రంగాలలో డిసెంబరు 27న పాక్ సైనికులు పోరాట విరమణ రేఖనిగాటి భారతభూభాగంలోకి చొచ్చుకువచ్చారు.

రెండు చోట్ల కూడా భారత సైనికులు పాక్ దురాక్రమణ దాడులను ప్రతిఘటించారు. మెంధార్ రంగంలో ఇద్దరు పాకిస్తానీలు మరణించారు. నౌషెరారంగంలో ఈశాన్యదిశవరుగర్ ప్రాంతంలోకి చొచ్చుకువచ్చిన పాకిస్తానీ సైనికదళంలోని 28 మంది అందరికందరూ వెనుదిరిగి పారిపోయారు.

తూర్పు పాకిస్తాన్-పశ్చిమ బెంగాల్ సరిహద్దులైన బెటాయికి 7 మైళ్లు దక్షిణంవైపు ఉన్న జనుము చేలకోస్తున్న రైతులమీద నిన్న పాకిస్తాన్ సైనికులు తుపాకిగుళ్ళు కురిపించారు. అస్సామ్-తూర్పుపాకిస్తాన్ సరిహద్దుపై సరీమ్‌గంజ్‌కు సైరుతిదిశన 7 మైళ్ళదూరాన గల భారతసైనికులపై నిన్న పాకిస్తానీలు కాల్పులుజరిపారు. మన సైనికులు తిరుగు కాల్పులుజరిపారు.

ఇంకా ఇక్కడికి అందుతున్న సమాచారాన్నిబట్టి పాకిస్తానీలు పూంచ్, నౌషెరా, లాహోర్ రంగాలలో మన చౌకీలపై కాల్పులుసాగిస్తూనే ఉన్నారు.

జమ్మూకాశ్మీర్ లోని మెంధార్, నౌషెరా, అఖ్నూర్ రంగాలలోను, పంజాబ్ లోని సియాల్కోట్ లాహోర్ రంగాలలోను తమ పరిస్థితిని మెరుగుపరచుకొనడానికి పాకిస్తానీలు బంకర్లు నిర్మించడం కూడా సాగుతున్నది.

తూర్పుపాకిస్తాన్ సైనికులు మన ప్రాంతాలలోనికి వచ్చి బూటీలు, మనవారి అపహరణ పంటల కొల్లగొట్టడం పశువుల నెత్తుకుపోవడం సాగిస్తున్నారని షిల్లాంగ్‌లో ప్రభుత్వ అధికారులద్వారా తెలియవచ్చింది.

గారో కొండలలోనున్న లభపూర్ గ్రామంపై వందమంది సాయుధపాకిస్తానీలు గతవారం దాడిచేసి గ్రామాన్ని కొల్లగొట్టారు.

పాకిస్తాన్ 71 సార్లు కొత్తగా పోరాట విరమణ ఉల్లంఘనలు జరిపినదని సమితిలో మన శాశ్వత ప్రతినిధి శ్రీ పార్థసారథి ఉథాంట్‌కు ఫిర్యాదు చేసారు

ధరలు పెంచినందుకు శిరోముండనం

జకార్తా, డిసెంబర్ 29 ఎ.ఎఫ్.పి

జావాలోని సుకబుమిలో అక్రమంగా ధరలు పెంచిన 30 మంది వర్తకుల తలలు గొరిగి వారిని నగర వీధులగుండా ఊరేగించినట్టు అంటారా వార్తాసంస్థ నేడు తెలిపినది.

ఇరాన్ ఆరోపణలపై ఇరాక్ ఖండన

బాగ్దాద్, డిసెంబర్ 29 (రాయిటర్)

ఇరాక్ విమానాలు ఇరాన్ గగనసీమను అతిక్రమించాయని, ఇరాక్ సైన్యాలు ఇరాన్ భూభాగంలోనికి దొచ్చుకు వచ్చాయనే వార్తలను ఇరాక్ ప్రభుత్వ ప్రతినిధి నిన్న ఖండించారు.

విదేశాలలో ప్రచారంలో ఉన్న వార్తలు కేవలం నిరాధారమైనవని ఆయన అన్నారు.

జనవరిలో నాలుగు రోజులు వియత్నామ్ పోరాట విరమణ

ఉభయ దేశాల అంగీకారం

సైగాన్, డిసెంబర్ 29 (రాయిటర్)

వచ్చేనెలలో వియత్నామ్ సంవత్సరాది సందర్భంగా నాలుగు రోజులపాటు యుద్ధవిరమణ జరగాలని దక్షిణ వియత్నామ్ ప్రభుత్వం భావిస్తున్నది.

క్రిస్మస్ సమయంలో యుద్ధవిరమణ జరగాలన్న ప్రతిపాదన జరగడానికి చాలాకాలం క్రిందటే దక్షిణ వియత్నామ్ ప్రభుత్వానికి పై అభిప్రాయం కలిగినట్టు అధికారవర్గాలవారు వివరించారు.

జనవరి 19 నుండి 23 వ తేదీవరకు వియత్నామ్‌లో టిట్ (సంవత్సరాది) ఉత్సవాలు జరుగుతాయి.

జనవరిలో సంవత్సరాది సందర్భంగా యుద్ధవిరమణ జరగాలని ఉత్తరవియత్నామ్ కూడా నిన్నటిదినం సూచించినది. ఇప్పుడు హోనోయ్ విజ్ఞప్తితో నిమిత్తం లేకుండానే తాము చాలాకాలంక్రితం పై నిర్ణయాన్ని గైకొనడం జరిగిందని దక్షిణవియత్నామ్ వర్గాలవారు చెబుతున్నారు.

ఉత్తరవియత్నామ్ ప్రతిపాదనపై వ్యాఖ్యానించడానికి నిన్న వాషింగ్టన్‌లో అమెరికా విదేశాంగశాఖ వర్గాలవారు నిరాకరించారు.

త్వరలో సోవియట్ ప్రతినిధివర్గం హానోయ్ సందర్శన

మాస్కో, డిసెంబర్ 29 (రాయిటర్)

ఉత్తర వియత్నామ్ కమ్యూనిస్టు పార్టీ ఆహ్వానాన్ని పురస్కరించుకుని సోవియట్ ప్రతినిధివర్గం త్వరలో ఉత్తర వియత్నామ్ సందర్శించగలదని నిన్న రాత్రి ఇక్కడ టాస్ వార్తా సంస్థ ప్రకటించినది.

మాజీ సోవియట్ ఉపప్రధాని అలెగ్జాండర్ షెలెపిన్ ఈ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారు.

సోవియట్ ప్రతినిధివర్గం హానోయ్ సందర్శిస్తుందన్న వార్తతో వియత్నామ్ యుద్ధం పరిసమాప్తం కానున్నదన్న వదంతులు వ్యాపిస్తున్నాయి.

అమెరికాతో సంప్రతింపులకు అంగీకరించవలసిందిగా హెలెపిన్ ఉత్తర వియత్నామ్ అధ్యక్షుడు హోచిమిన్‌పై ఒత్తిడి తీసుకు రాగలరని అనుకుంటున్నారు.

పాక్ నిర్బంధంలో భారతీయ వైమానిక అధికారులు

న్యూఢిల్లీ, డిసెంబరు 29 యుఎన్ ఐ

భారత వైమానిక దళానికి చెందిన ఈ దిగువ అధికారులు యుద్ధఖైదీలుగా పాకిస్తాన్ నిర్బంధంలో ఉన్నట్టు ప్రభుత్వానికి సమాచారం అందినది:

స్క్వాడ్రన్ లీడర్ ఓంకార్ నాథ్ కాకర్, స్క్వాడ్రన్ లీడర్ బి. ఎస్. సికంద్, ఫ్లయిట్ లెఫ్టినెంట్ లోక్, ఫ్లయిట్ లెఫ్టినెంట్ మాయాదేవ్, ఫ్లయిట్ లెఫ్టినెంట్, కడదంగని, ఫ్లయిట్ లెఫ్టినెంట్ కె.పి. కరియప్ప ఫ్లయింగ్ ఆఫీసర్ ఎక్సుమ్ సింగ్

బొంబాయి జవుళి కార్మికుల సమ్మె

ఒక ఫ్యాక్టరీలో ఘర్షణ జరిగిన ఫలితంగా ముగ్గురికి గాయాలు

బొంబాయి, డిసెంబర్ 29

కమ్యూనిస్టు నాయకత్వాన, ముంబాయిగిర్ని కమ్‌గార్ యూనియన్ జవుళి కార్మికులు నేడు ప్రారంభించిన సమ్మె ఫలితంగా బొంబాయిలోని జవుళి మిల్లులన్నీ మూసి వేశారు.

కొంత మంది ఇతర యూనియన్లకు చెందిన కార్మికులు సమ్మెకువ్యతిరేకంగా నినాదాలు చేశారు. వ్యతిరేక యూనియన్లకు చెందిన కార్మికులకు ఇండియా యునైటెడ్ మిల్లు వద్ద సంఘర్షణ జరిగింది. ముగ్గురు కార్మికులకు గాయాలు తగిలాయి. ఈ సందర్భంలో పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు.

బొంబాయి నగరంలోని 60 జవుళి మిల్లుల వద్ద పోలీసు దళాలను కాపుంచారు.

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్రీయ మిల్ మజ్దూర్ సంఘ కార్మికులు సమ్మెను వ్యతిరేకించారు. వారి అంచనాల ప్రకారం, ఆరు మిల్లులు మాత్రమే పని చారు లేక మూసి నేయ బడ్డాయి. 20 మిల్లులు పూర్తి కార్మికులతో పని చేస్తున్నాయి. 34 మిల్లులలో మాత్రం కార్మికులు పూర్తిగా పోయరు కానందున కొంత పని మాత్రమే జరిగింది

యాజమాన్యం ఇబ్బందుల పాలవ మూసి వేసిన మిల్లులను, ప్రభుత్వం తీసుకొని నిర్వహించాలనీ. పదే పదే కార్మికులను బదలీ చేయ కూడదనీ. 1964 సంవత్సరపు బోనస్ తక్షణమే కార్మికులకు ఇవ్వాలనీ. రాష్ట్రంలోని ఇతర మిల్లులలో తగ్గించిన కరువు భత్యాన్ని అధికం చేయాలనీ. కార్మికులు కోరుతున్నారు.

ప్రభుత్వం తమ కార్మిక వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే, నిరవధికంగా సమ్మె చేయాల్సి ఉంటుందని. శ్రీ ఎస్.ఎ. పాటికర్ ఎం. ఎల్. ఎ హెచ్చరించారు.

డాంగే, ఫెర్నాండెజ్‌ల హెచ్చరిక

సాయంకాలం గిర్ని కామ్‌గార్ సంఘం సభలో మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ (మితవాద) అధ్యక్షుడు డాంగె నేటి సమ్మె కానున్న "భారత్ బంద్"కు చాంపియన్ అన్నారు.

మరోచోట మిల్ మజ్దూర్ సంఘ సభలో మాట్లాడుతూ జార్జి ఫెర్నాండెజ్ జనవరి 8వ తేదీనాడు "మహారాష్ట్ర బంద్" గురించిన నిర్ణయం గైకొనబడుతుందన్నారు.

నాగపూర్‌లో జవుళి కార్మికుల సమ్మె

నాగపూర్, డిసెంబరు 29 (పి.టి.ఐ)

నాగపూరు మూడువేలమంది జవుళి కార్మికులు నేడు సమ్మె చేశారు.

సమ్మె చేస్తున్న కార్మికులుడివిజనల్ కమిషనరు కార్యాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి ఒక మెమొరాండం సమర్పించారు.

కువైట్ అసెంబ్లీలోని ప్రతిపక్ష సభ్యుల రాజీనామాలు ఆమోదం

కువైట్, డిసెంబర్ 29 (రాయిటర్)

కువైట్ నేషనల్ అసెంబ్లీలోని అరబ్ నేషనలిస్ట్ పార్టీ అనే ప్రతిపక్షానికి చెందిన 8 మంది సభ్యుల రాజీనామాలను అసెంబ్లీ ఆమోదించినది.

నాగార్జునసాగర్‌కు మరి కోటిన్నర సహాయానికై కేంద్రానికి అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 29

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగించడానికై ఈ ఎడాది అదనంగా ఒకటిన్నరకోట్ల రూపాయల గ్రాంటును మంజూరుచేయవలసిందని కేంద్రాన్ని కోరడానికి ప్రాజెక్టు కంట్రోల్ బోర్డు నిశ్చయించింది.

నిన్న ప్రాజెక్టు స్థలంవద్ద జరిగిన కంట్రోల్ బోర్డు సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

సమావేశంప్రాజెక్టు నిర్మాణానికై ఈ ఎడాది జరిగినకృషిని సమీక్షించి, ఈ సంవత్సరకాలంలో ఇక్కడ జరిగినంత కృషి ఇంతవరకు మరే ప్రాజెక్టువద్ద జరుగలేదన్న అభిప్రాయాన్ని వెల్లడించింది.

నిన్నజరిగిన ప్రాజెక్టు కంట్రోల్ బోర్డు సమావేశానికి మంత్రులు, ఇంజనీర్లు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు హాజరైనారు దేశంలోతలెత్తిన ఆహారకొరత సమస్యను పరిష్కరించడానికి నాగార్జునసాగరు ప్రాజెక్టు నిర్మాణాన్ని సత్వరం పూర్తిచేయవలసిన అవసరాన్ని వారు (సమావేశ సభ్యులు) వివరించినట్టు తెలుస్తున్నది.

ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం 17 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగింది. ఆర్థిక సంవత్సరం ముగిసే లోపల ప్రాజెక్టుపై మరో కోటిన్నర రూపాయల మొత్తాన్ని ఖర్చుపెట్టవలసి వున్నది.

ఒకటిన్నరకోట్ల రూపాయల మొత్తాన్ని అదనపు గ్రాంటుగా మంజూరు చేయవలసిందని కంట్రోల్ బోర్డు కేంద్ర ప్రభుత్వాన్ని కోరడానికి నిశ్చయించింది ఈ ప్రాజెక్టు నిర్మాణం త్వరలో పూర్తి కావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాంఛిస్తున్న కారణన కేంద్రం నుండి ఈ మొత్తాన్ని అదనపు గ్రాంటుగా పొందడానికి ఇబ్బంది వుండదన్న అభిప్రాయంలో ప్రాజెక్టు కంట్రోల్ బోర్డు పై నిర్ణయం గైకొన్నది. ఈ నెలారంభంలో నాగార్జునసాగర్ వద్దజరిగినసభలో ఒకప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ప్రసంగిస్తూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరలోపూర్తిచేయవలసిన అవసరమెంతైనా వున్నదన్నారు.

వచ్చే జూన్ నాటికి నాగార్జునసాగరు నీరు వదలడం ఖాయమని ప్రాజెక్టు ఆయకట్టుదార్లకు హామీ యివ్వడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకొనడానికి సన్నద్ధమై వుండవలసిందని చెప్పడానికి ఫిబ్రవరి నెలలో ప్రాజెక్టు ఆయకట్టుదార్ల సభ జరపడానికి బోర్డు సమావేశం సూచించింది.

వచ్చే జూన్ నెలనుండి 5-7 లక్షల ఎకరాల భూమిని పారుదలలోకి తీసుకొనిరావడానికై గత మే నెల నుండి అమలు జరుపుతున్న సమీకృత(అభివృద్ధి) కార్యక్రమంద్వారా సాధించిన ప్రగతిని సమావేశం సమీక్షించింది.

వచ్చే జూన్ మాసంనాటికి నాగార్జునసాగర్ డాంను సముద్ర మట్టానికి 490 అడుగులఎత్తుకు పెంచడానికి ప్రాజెక్టు కంట్రోల్ బోర్డు నిశ్చయించింది.

బోర్డు సమావేశం, ప్రాజెక్టు క్రింద మునిగిపోయే ప్రాంతాలవారికి పునరావాసం కల్పించడానికై జరిగిన కృషినికూడా సమీక్షించింది ప్రాజెక్టువల్ల ముంపు ప్రమాదానికి లోనయ్యే ప్రాంతాలకు చెందిన రెండువేలకుటుంబాలకు పునరావాస సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుంది. ఈ కుటుంబాలలో 1185 కుటుంబాలకు ప్రత్యామ్నాయపు వసతి చూపడానికి నిర్దేశించిన 9 కేంద్రాలలో మౌలికవసతులు పూర్తిఅయినవి.

బక్షీ వ్యవహారంలో అప్పీలు చేయనున్నట్టు కాశ్మీర్ మంత్రి వెల్లడి

జమ్మూ, డిసెంబర్ 29 (పి.టి.ఐ)

బక్షీ గులామ్ మహమ్మద్ పై అవినీతి ఆరోపణల గూర్చి ఏక సభ్య కమిషన్ విచారణ చెల్లనేరదంటూ జమ్మూ-కాశ్మీర్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీమ్ కోర్టులో కాశ్మీర్ ప్రభుత్వం అప్పీలు చేయగలదని కాశ్మీర్ హోమ్ మంత్రి శ్రీ డి. ధార్ చెప్పారు.

SALE OF THE YEAR

ఫ్యాక్టరీ అదనపు సరుకు
రు. 1/- ఖరీదైనది 50 పైసలకు తగ్గించబడినది

*లిబర్టీ చేనేత బుష్ షర్టులు	రు. 18-50	ఇప్పుడు రు. 14-50
*లిబర్టీ షాప్ సాయిల్డ్ షర్టు	రు. 16-00	ఇప్పుడు రు. 9-50
*చెరిలిన్ బుష్‌షర్టులు	రు. 37-50	ఇప్పుడు రు. 27-50
అసోసియేటెడ్ అపెరల్స్ ఉత్పత్తి		
*చెరిలిన్ షూటింగ్—మీటరుకు	రు. 42-50	ఇప్పుడు రు. 29-50
శ్రీరామ్ మిల్స్ ఉత్పత్తి		
*మగపిల్లల హాఫ్ ప్యాంటు	రు. 3-00	ఇప్పుడు రు. 1-00
స్త్రీల బ్లౌజులు	రు. 9-50	ఇప్పుడు రు. 3-00
*పురుషుల బుష్‌షర్టులు	రు. 12-00	ఇప్పుడు రు. 4-50

DISCOUNTS 10%-50%

*లిబర్టీవారి డిస్కౌంట్ స్టూడ్ పెరయిటీలు — 10% తగ్గింపు
*ఒక లాటు పురుషుల పుల్‌వర్, సైలాన్ ఫుల్ టవర్స్
*ఒక లాటు ఎల్‌సన్స్ మెన్స్, బాయ్స్ బుష్‌షర్టులు — 50% తగ్గింపు
*ఒక లాటు ఫ్రాకులు

లిబర్టీవారు తయారుచేసిన డిస్ప్లే 100% చెరిలిన్ షర్టులియూజా దొరుకును

ELSONS

2538, రాష్ట్రపతిరోడ్ సికిందరాబాద్ ఫోన్: 73078
(హెచ్. ఓ: మౌంట్‌రోడ్, మద్రాసు)

పంచాంగం

గురువారం డిసెంబర్ 30

శ్రీప్రజోత్పత్తి చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర పుష్య శుక్ల సప్తమి మధ్యాహ్నం గం. 1-54 నిం॥ వరకు తదుపరి అష్టమి ఉత్తరా భాద్ర రాత్రి (ఇల్లవారుజామున) గం. 4-31 నిం॥ వరకు తర్వాత రేవతివర్జ్యం మధ్యాహ్నం గం. 12-50 నిం॥ నుండి గం. 2-36 నిం॥ వరకు.

ఉదయము కొత్త వ్యాపారములను ప్రారంభించుటకూ, క్షౌరకార్య సంబంధ విషయములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, ప్రయాణములకూ, విలువైన వస్తువుల కొనుగోలునకూ, స్త్రీకృత్య లేపన్‌కూ శుభము.

మధ్యాహ్నం సాయంసమయములు నూతన ప్రయత్నములకును, శుభము కాదు బహిరంగసభలు ఉద్యోగ ప్రయత్నములు, క్షౌరకార్య సంబంధ విషయములు. స్త్రీకృత్యలేపన్ శుభ ఫలితముల నీయజాలవు.

వ్యాపారరంగం;- నూనెలు నూనె గింజలు ధర హెచ్చును. వ్రత్తి, జనవార ధర తగ్గును. వెండి బంగారములు. స్టాకులు, షేర్లు యథాతథముగా నుండును.

ఆంధ్ర భూమి

గురువారం, 30 డిసెంబర్ 65

ఎవరు ఎవరిని విమర్శిస్తున్నట్లు?

ఇద్దరు ఆంధ్ర నాయకులు— కేంద్రంలో మంత్రి పదవులలో ఉన్నవారు — నిన్న మొన్న వేర్వేరు చోట్ల తమ ఉపన్యాసాలలో వెలువరించిన అభిప్రాయాలు గమనించదగినవి. నిజానికవి అభిప్రాయాలు కావు: వాటిని విమర్శలనడం సముచితం.

కేంద్రంలో స్టేట్ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య గారు గుంటూరులో ప్రసంగిస్తూ, ఆంధ్ర రాష్ట్ర రాజకీయాలలో కులతత్వం బాగా ప్రబలిపోయిందని విమర్శించారు. ఆ విషయాన్ని యిప్పుడాయన కొత్తగా కనుక్కున్నారేమో తెలియదు. ఇన్నేళ్లుగా ఆయన దృష్టికి రాకపోవడం విచిత్రం. రాష్ట్రానికి చెందిన పాలకవర్గ నాయకులలో ఆయనొకరు. 1957 నుండి కేంద్రంలో మంత్రి పదవిలో ఉన్నారు. రాష్ట్రరాజకీయాల పోకడలు ఎలా ఉన్నాయో, నాడి ఎలా ఉందో, ఎప్పటికప్పుడు ఆయనకు తెలుస్తూనే ఉంటుంది. రాష్ట్రానికితరుచుగా వచ్చి విరివిగా పర్యటిస్తూంటారు. ఇప్పుడు అకస్మాత్తుగా యీ విమర్శ ఎందుకు చేయవలసి వచ్చిందో తెలియదు. రాష్ట్ర రాజకీయాలలోని వెలుగునీడలు యివాళ కొత్తగా మారలేదు. చిరకాలం నుండి ఒకలాగే ఉన్నాయి. మొదటి నుండీ ఆ విమర్శ ఆయన చేసిఉంటే బాగుండేది.

ప్రతిపక్ష నాయకులు చేయవలసినవిమర్శను పాలకవర్గ నాయకుడు చేస్తూంటే, ఆయన ఎవరిని అభిశంసిస్తున్నట్లు? రాష్ట్రవాతావరణం ఆ విధంగా ఉంటే, పాలకవర్గ నాయకుడిగా ఆయనపై కూడా కొంతబాధ్యత లేదా?

ఎన్నికల సమయం దగ్గిరపడుతున్న కొద్దీ పాలకవర్గ నాయకులే విచిత్ర కంఠాలను అలవరుచుకొని ప్రసంగించడం మనకుకొత్తకాదు. ఒకానొక అవాంఛనీయ పరిణామాన్ని తెచ్చి పెట్టేదీ వారే; ఆ పరిణామం మంచిది కాదంటూ అప్పుడప్పుడు ఘాటుగా ఉపన్యసించేదీవారే. ప్రజలను దిగ్భ్రాంతులను చేసి జోకొట్టడానికి అదొక పద్ధతి.

కేంద్రంలో క్యాబినెట్ హోదాగల మంత్రి శ్రీ సంజీవయ్య గారు నాగపూరులో ప్రసంగిస్తూ, దేశంలో సోషలిస్టు వ్యవస్థను పాలకవర్గం స్థాపించడంలేదని విమర్శించారు. ధనికులకూ, నిర్ధనులకూ మధ్య ఉండే తీవ్ర వ్యత్యాసాన్ని తొలగించడానికి మన నాయకులు కృషి చేయగలరా అని ప్రశ్నించారట. ప్రజాస్వామ్య సోషలిజమ్ స్థాపించాలని ఖువనేశ్వర్ కాంగ్రెస్ సమావేశం తీర్మానించినా, ఇంత వరకూ కేంద్రంగాని, రాష్ట్ర ప్రభుత్వాలుగాని, ఎట్టి చర్యలూ తీసుకోలేదని అన్నారు.

ప్రసంగ సంక్షిప్త పాఠాన్ని చదివిన వారికి "కలయో వైష్ణవ మాయయో!" అనిపిస్తుంది. శ్రీ సంజీవయ్యగారు ప్రతిపక్షనాయకులు కారుగదా అనే అనుమానం వస్తుంది. కారని మనకు తెలుసు. పాలకవర్గ అగ్రనాయకులలో ఒకరని తెలుసు. 1952 నుండి పదవిలో ఉన్నారు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవినేకాక, జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని కూడా అలంకరించారు.

ఇవాళ కేంద్రంలో ఒక ముఖ్యశాఖను నిర్వహిస్తున్న క్యాబినెట్ మంత్రి;— ఆయన ఎవరిని విమర్శిస్తున్నట్లు? సోషలిజమ్ స్థాపనకు అడ్డు వస్తున్న దెవరు? ప్రజాబాహుళ్యం మాత్రం కారు. మరెవరు? కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అదే అయినప్పుడు, ప్రజలు అదే కోరుకుంటున్నప్పుడు, అవరోధం ఎక్కడున్నది? సంజీవయ్యగారు వివరించలేదు. కేంద్ర, రాష్ట్ర నాయకులలో అత్యధికులకు సోషలిజమ్ పట్ల విశ్వాసం లేదని మనం అర్థం చేసుకోవాలి. అందువల్లనే సంజీవయ్యగారు బాధపడుతూ ఉండాలి.

సోషలిజమ్ తమ ధ్యేయంగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీలోనే, మళ్లీ "సోషలిస్టు ఫోరమ్" అని ఒక ప్రత్యేకమైన తెగ ఉన్నది. తక్కిన వారెవరు? సోషలిజానికి వ్యతిరేకులా? అయితేతీర్మానాన్ని ఎందుకు ఆమోదించారు? అధికారపార్టీ విచిత్రమంతాఅక్కడేఉన్నది. పదవీ కాంక్ష మినహా తక్కిన విషయాలలో ఎవరి లక్ష్యాలు వారివి. సిద్ధాంత విభేదాలున్నా ఎవరూ విడిపోరు. కలిసికట్టుగా అధికారంలో ఉంటూనే పరస్పర విరుద్ధల ఆశయాలకోసం కృషి చేస్తూంటారు. ఆ విషయంలో వారు సాధించిన సహజీవనం ఎనలేనిది. ఈ విధంగా ప్రభుత్వాన్ని నడిపించే రాజకీయ పార్టీప్రపంచంలో మరెక్కడా లేదు. దీనినే భిన్నత్వంలో ఏకత్వం అందామా? పదవి ఒక్కటే సత్యం: తక్కిన దంతా మిథ్య అనేది పాలకవర్గంవారి అమోఘ సిద్ధాంతం.

అందుకే జాతీయ దృశ్యం గజిబిజిగా ఉంది. ఏ ఒక్క సమస్యా పరిష్కారం కాదు. ప్రజలూ, ప్రతిపక్షాలూ చేయవలసిన విమర్శలను పాలకవర్గనాయకులే చేస్తూంటారు. ఎవరు ఎవరిని విమర్శిస్తున్నారో బోధపడక, సమస్యల పరిష్కారానికి బాధ్యత ఎవరిదో అర్థంకాక ప్రజలు తికమక పడడమే పాలకవర్గానికి కావలసింది.

రాజకీయ పర్యావలోకనం

కొత్త సంవత్సరంలో ఇండియా ఎదుర్కోవలసిన కొన్ని సమస్యలు

నూతన సంవత్సరం అనేక క్లిష్ట సమస్యలతో తీవ్రమైన సంక్షోభ కాలంగా వుంటుందని రాజకీయ పండితులు చెప్పుతున్నారు. దీనికి కారణాలు లేకపోలేదు. భారత దేశంపై చైనా దండయాత్ర చేసి మూడేండ్లయినా-ఆ నాటి కన్నా నేడు దేశ భద్రతకు తీవ్రమైన ప్రమాదం తలఎత్తినదని గ్రహించడం కష్టం కాదు. చైనా దండయాత్ర కాలం(1962 అక్టోబర్ -నవంబర్)జరిగిన రెండు ఘటనలు మాత్రంగా పరిశీలిస్తే 1965 ఆగస్టులో భారత దేశంపై పాకిస్తాన్ సాగించిన దండయాత్ర వెనుకనున్న కుట్ర తెలిసివస్తుంది. ఉధృతంగా దూసుకు వస్తూండిన చైనా సేనలను ఎదిరించుతూ వుండిన భారత సైన్యానికి అయుధాలు ఆహారం సరఫరాచెయ్యడం దుర్లక్షణమై. భారత ప్రభుత్వం పాకిస్తాన్ సహకారమును కోరింది. నీపాలో పోరాడుతున్న భారతసైన్యానికి తూర్పు పాకిస్తాన్ నుండి సరఫరా అందించడం అతిముఖ్యమైన విషయం. అలాగే లడక్‌లో చైనా సైన్యంతో పోరాడుతుండిన భారత సైన్యానికి సరఫరాలకు సులువైన మార్గసంబంధం అక్రమిత కాశ్మీర్ నుండి వున్నది. అటు లడక్-ఇటు నీపాలోనూ భారత సేనకు సహాయం అందించడం, అటు తూర్పు పాకిస్తాన్-ఇటు అక్రమిత కాశ్మీర్ నుండి సులువవుతుంది. కనుక పాకిస్తాన్ ప్రభుత్వాన్ని అశ్యర్థించడం జరిగింది. కాని ఇందుకు పాకిస్తాన్ నిరాకరించిందని విషయజ్ఞులకు తెలుసు.

భారతదేశ మిత్రదేశంగా ప్రవర్తించి టిబెట్‌ను ఆక్రమించిన సందర్భంలో చైనా ఎంత లోతైన కుట్రను పన్నిందో భారత సేనలకు సరఫరాలకు సహితం పాకిస్తాన్ భూభాగము ఉపయోగించుకొనను తిరస్కరించడంలోఅంతకుట్రమిడి వున్నదనేది స్పష్టం, చైనా దండయాత్రతర్వాత జరిగిన సంఘటనలనుజాగ్రత్తగా పరిశీలిస్తే- ఛాలా కాలంగా చైనా పాకిస్తాన్‌లు కలిసి భారతదేశానికి వ్యతిరేకంగా కుట్ర చేస్తున్నట్లు తెలుస్తుంది. ఆక్రమిత కాశ్మీర్ భూభాగంలో కీలకమైన ప్రాంతమును చైనాకు కట్టిపెట్టడం, చైనా సైనిక నిపుణులు, పాకిస్తాన్ సేనలకు తరిఫీదు ఇవ్వడం, వల్చిమతూర్పు పాకిస్తాన్‌లలో అనేక విధ్వంసక కేంద్రాలను నెలకొల్పి, గెరిల్లా యుద్ధంలో లక్షన్నర ముజాహిద్‌లకు తరిఫీదు ఇవ్వటం. విమాన, సముద్ర ప్రయాణ ఒడంబడికలే కాకుండానే ఆయుధాలు సరఫరాకు అగ్రిమెంట్లుచేసుకోవడం, తుదకుకాశ్మీర్ విషయంలో పాకిస్తాన్‌ను బలపరచడమే గాకుండా కాశ్మీర్ విముక్తికి పాకిస్తాన్ సాగించే యుద్ధానికి చైనా సర్వవిధాల తోడ్పడుతుందని ప్రకటించడం 1965 ఆగస్టు సెప్టెంబరులో పాకిస్తాన్ సాగించిన దండయాత్రి సమయంలో చైనా ప్రదర్శించిన వైఖరి కాకుండాతూర్పుపాకిస్తాన్‌లో కమ్యూనిస్టు పార్టీపైనిషేధాన్నీ రద్దుచేసి పాకిస్తాన్‌లో చైనా అనుకూల శక్తులను పోత్సహించడం వగైరా అనేక గర్భిత విషయాలను బయటపెడ్తాయి.

పైవిషయాలను పరిశీలించినప్పుడు కొన్ని స్పష్టమైన పోకడలు కన్పిస్తాయి. ఆగ్నేయ ఆసియాను చైనా స్వాధీనం చేసుకొనడానికి ప్రజాస్వామ్య దేశమైన భారతదేశం పెద్ద అడ్డంకి. భారత దేశముసేకాదు, ఆగ్నేయ ఆసియాలో కలసివస్తుందని ఇద్దరూ ఊహించి వుండవచ్చు. కాని రెండవసారి క్రమనుకూలా భారత ప్రజలు భగ్నం చేశారు. చైనా స్నేహంతో భారతదేశంపై కయ్యానికి కాలుదువ్వే పాకిస్తాన్ చాలా క్లిష్ట సమస్యలను ఉత్పన్నం చేసింది. పాకిస్తాన్ రష్యా-చైనాల రెంటికీ సరిహద్దు కావున భవిష్యత్తులో కమ్యూనిస్టు వ్యాప్తిని అరికట్టను అమెరికా పాకిస్తాన్‌ను యుద్ధాయుధంగా చేసుకుంది. తుదకదికమ్యూనిస్టు చైనాతో స్నేహంచేసి-చైనా యుద్ధ వ్యూహాలో పాచికయిపోయింది. ఆగ్నేయ ఆసియాలో చైనా బలపడడం, రష్యాకు ఇచ్చుట స్థానం లేకుండాపోవడం, ఈ భూఖండమును చైనా-అమెరికాలకు వదలి వెయ్యటం రష్యాకు ప్రమాదం కావున గతంలో పాకిస్తాన్ విషయంలో రష్యా ఏ వైఖరి వహించినా-ఇప్పుడు దానితో మిత్రత్వం నడిపి-అది చైనాకునన్నిని హితంగాకుండా చూడడం నేటి రష్యా వైఖరిలా వుంది. ఈ కారణంవల్లనే, ఇండో-పాక్ సంప్రదింపులకు తాష్కెంట్‌లో సమావేశం ఏర్పాటు చేయడమే కాక-కాశ్మీర్ వివాద గ్రస్తమైన సమస్య అనే స్థితికి రష్యా దిగజారుతుంది. కాశ్మీర్ సమస్యను పరిష్కరించడానికి ప్లెబిసైట్ తప్ప నిరి అని అమెరికా-బ్రిటన్లు ఇప్పుడు పట్టు పట్టక పోయినా-కాశ్మీర్ వివాద కరమైన విషయమేనని తలంపులో ఇంకా వున్నారు. అంటే అర్థం అన్ని అగ్ర రాజ్యాలు ఈ విషయంలో తటస్థత వహించడం, లేక వివయాన్ని వాయిదా వెయ్యటం విధానముగా పెట్టుకొనటంలో అర్థం ఒక్కటే. ఏదేశంలోనైనా ఏదో ఒక భాగంలో, ఒక మతస్థులు అధికంగా వుంటే అది ప్రత్యేక దేశమని వాదించితే, ఈ ప్రపంచంలో ఏ దేశపు వునికీ వుండదు.

అయినప్పటికీ అగ్ర రాజ్యాలు ఎందుకిల్లా మంకు పట్టు పట్టడమూ అంటే- పాకిస్తాన్ చైనా నుండి వేరుచేసి-తమ విశ్వవ్యాపితయుద్ధ చదరంగంలో భాగస్వామిని చెయ్యగలమనే ఆశమండే ఈ వైఖరి వహించుతూ వుండవచ్చు. నేటి పరిస్థితులను నింపోవలోకనం చెయ్యగలిగితే ఇది అర్థంలేని అంచనా అని తేలుతుంది. తనవిషయంలో అగ్రరాజ్యాలకన్నా చైనాయే సాహసోపేతమైన ఎత్తుగడతో పాకిస్తాన్‌ను బురదలోకి దించింది. కాశ్మీర్ విషయంలో అగ్రరాజ్యాలు పైనక్కు వెళ్ళాయా-పాకిస్తాన్ వాటికి శాశ్వతంగా దూరమవుతుంది. లేకఇండియాను తిరస్కరించాయా — ఇండియా అగ్రరాజ్యాల సహాయాన్ని కోల్పోతుంది కావున అంత్యంలో రెండు రకాలా చైనాకే లాభిస్తుందని చైనా అంచనా. కావునసేటి పాక్-చైనాకలయికను గాని కాశ్మీర్ విషయమునుగాని ఏదో కొలది భూభాగముల విషయమో పరిహద్దుల పేచీ గ్రాదనో పరిశీలించితే దీనికి పరిష్కారమే లభించకపోవచ్చును.

చైనా దురాక్రమణ తంత్రంద్వట్యాపాకిస్తాన్ అన్ని ప్రధాన విషయాలలోనూ చైనాకు వంత పెయ్యటం దృష్ట్యా (టిబెట్ విషయమై కమ్యూనిస్టు దేశాలతో ఓటు చేయడం వరకూ వెళ్ళింది) కాశ్మీర్ విషయాన్ని వంటరి చేసి చూడడం అర్థంలేని విషయం. కాశ్మీర్ అతి కీలకకూడలి ప్రాంతము. అది స్వతంత్రంగా వుండడమో - పాకిస్తాన్‌కు భాగం కావడమో అంటేఅర్థం- చైనా దురాక్రమణకు రహదారిని అప్పగించడం అవుతుంది కావున - అగ్రరాజ్యాలు ఈ విషయమై మరచి పోయి పాకిస్తాన్‌ను అదుపులో పెట్టడం తప్పగత్యంతరంలేదు ఇట్టి స్పష్టమైన ఖచ్చితమైన పద్ధతిని చేపట్టినప్పుడే పాకిస్తాన్‌లో అంతర్గతంగా వున్న జాతీయ ప్రజాస్వామ్యచైనావ్యతిరేక శక్తులకు పట్టుదొరికినేటి పాకిస్తాన్ నియంతలను పాటుకు తినుకులాడు అవకాశం ఏర్పడుతుంది అంతే కాదు ఇట్టి వైఖరి ఆగ్నేయ ఆసియాలో చైనావ్యతిరేక శక్తులకు, దేశాలకు ధైర్యమును పురి కొల్పి ప్రజాస్వామ్య శక్తులఐక్యత సాధ్యమవుతుంది. అగ్రరాజ్యాలే కాకుండా భారతదేశం ఈ విషయంలో స్పష్టమైన వైఖరిని అనుసరించకుండా విషయమును కాట వేసే తత్వం, పరిష్కారమును వాయిదా వేసే వైఖరివలన అస్పష్టత, ఆర్థికభారం పెరిగి అంతర్గత అశాంతికి కారణమవుతుంది. సరిగ్గా చైనా కోరుతున్న దే ఇది. పెద్దపెట్టున ముఖాముఖి యుద్ధం లేకుండా నిత్య సంఘర్షణతో ప్రమాదమును పొడిగించి అటు పాకిస్తాన్‌లో చైనా అనుకూల వాతావరణం. ఇటు ఇండియాలో ఆయోమయ పరిస్థితిని సృష్టించడం నూతనసంవత్సరంలో దాని కార్యక్రమం కావచ్చును కావున, ఇట్టి కార్యక్రమాన్ని చురుకుగా చొరవతో ఖచ్చితంగా అదుపులో పెట్టి వైఖరి ఇండియా చేపట్టి, నూతన సంవత్సరం నూదించే ప్రమాదమును తట్టుకుంటుందని ఆశిద్దాము.

జి. సి. కొండయ్య
యం. యల్. ఏ.

రోడ్డును వెడల్పు చెయ్యాలని విజ్ఞప్తి

ప్రజావాణి

అయ్యా,

హయాత్‌నగర్ గ్రామము హైదరాబాదు విజయవాడ రోడ్డులో హైదరాబాదుకు 10 మైళ్ళ దూరములోనున్నది హైదరాబాదు విజయవాడరోడ్డు మన భారతదేశములోని జాతీయ రహదారులలో అత్యంత ప్రముఖ స్థానమును కలిగియున్నది. కాని ఈ రోడ్డు విషయము గమనించే వారేలేరు, బహుశా ఈ రహదారిపైనున్న ట్రాఫిక్ పరిధారిపై లేదేమో అనిపిస్తుంది, మరి అలాంటప్పుడు దీని అభివృద్ధికి సత్వర చర్యలు ఎందుకు తీసుకోరు? ఈ రోడ్డు ఎక్కడకూడా సవ్యంగా లేదు. గుంటలతోను దిబ్బలతోను నిండియున్నది. మద్రాసు నుండి కన్యాకుమారి వరకు అదనపురోడ్డు నిర్మించడానికి పెద్ద మొత్తాన్ని మంజూరు చేసిన మన కేంద్ర ఆర్థిక మంత్రి టి. టి. కృష్ణమాచారి గారు ఈ విలువైన ఈ రహదారిని వెడల్పు చేయకపోవడంవల్ల ఈ రోడ్డుపై రోజూ ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నవి. పి. డబ్ల్యు డి వారు దీనిని వెడల్పుచేసి ప్రమాదాలనివారణకు కృషి చేయకపోవడము శోచనీయము. ఇకనైనా అధికారులు సత్వరమే ఈ రోడ్డు వెడల్పుపెంచి, రహదారా సౌకర్యాలకు అనువుగా ఉండేట్టుచూసి, ప్రమాదాల నివారణకు తోడ్పడాలని కోరుతున్నాము

సి. కృష్ణన్, బి. ప్రభాకర్
హయాత్‌నగర్

* * *

బోయిగుడాలో పోస్టాఫీసు ఆవశ్యకత

అయ్యా,

హైదరాబాద్ నగరంలోని అగాపురా, ప్రకాశ్‌నగర్, దోభీఘాట్, "డి" క్లాస్ బిల్డింగులకు బోయిగూడ కమాన్ ముఖ్య కేంద్రంగా యుంది. ఈ ప్రాంతాలలో బడు వేల జనాభా కలదు. కాని ఈ ప్రాంతాలకు పోస్టాఫీసు ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. ఇంతకుముందు పోస్టాఫీసు ఏర్పాటు విషయమై మనవి చేసుకొంటిమి కాని ఏమిలాభం లేకపోయింది.

బోయిగూడ కమాన్ బయట ప్రాంతంలో "సీతారాంపేట్" అను పేరుతో నడుపుచున్న పోస్టాఫీసు ఒకటి కొన్ని మాసాల క్రితం యింకెడిది. ఇప్పుడు ఆ పోస్టాఫీసును అక్కడినుండి పూర్తిగా తొలగించి వేశారు. అక్కడ ఉత్తరాలు వేసే డబ్బాకూడ లేదు.

దీనివలన స్థానిక ప్రజలు రెండు మూడు ఫర్లాంగుల దూరంలో యున్న గోపాలమాల్ లేక మంగళ్ హాట్ పోస్టాఫీసులకు వెళ్ళవలసి వస్తున్నది. దీనివలన ఈ ప్రాంత వాసులకు చాలా ఇబ్బంది కల్గుచున్నది. తపాలా శాఖ అధికారులు స్థానికుల సౌకర్యార్థమై వెంటనే బోయిగూడ కమాన్‌లో పోస్టాఫీసు ఏర్పాటుచేసి మాన్యాయమైన కోర్కెలు నెరవేర్చవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అంబటి శంకర్ గంగపుత్ర
బోయిగూడ

* * *

కూకట్‌పల్లి కాదు కొత్తలాపురం

అయ్యా,

సికిందరాబాదు సమీపంలోని కూకట్‌పల్లిలో హెచ్. ఎం. టి. ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం, అనే వార్త మమ్ములను ఆశ్చర్య చకితులను చేసినది. హెచ్. ఎం. టి. ఫ్యాక్టరీకూకట్‌పల్లికి మూడు మైళ్ళ దూరంలో ఉన్నది. నిజానికి యీ ఫ్యాక్టరీ కొత్తలాపురం గ్రామ శివార్లలో ఉన్నది. మా గ్రామ పట్టేదారు యీ ఫ్యాక్టరికి 950 ఎకరాల భూమిని సేకరించారు. బహుశా కంపెనీ అధికారులు వార్తను తప్పుగా పంపినందువల్ల యీ విధంగా ప్రకటించారేమోనని అనుకొంటున్నాము. ఇకనైనా హెచ్.ఎం.టి.ఫ్యాక్టరీ-కొత్తలాపురం అని వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

బి. పాపయ్యగౌడ్
కొత్తలాపురం: ఎన్. రామమూర్తి
బి. కృష్ణమూర్తి

* * *

రామగిరిలో నల్లాల దుస్థితి

అయ్యా

మా రామగిరిలో నల్లాలు చాలా అరుదుగా యున్నవి. అందులో కొన్ని మాత్రమే పనిచేయును ఇప్పుడు అవి కూడ పని చేయటలేదు. వర్షములు లేకపోవుట వలన బావులలో నీరు లభించక పోవుటతో ప్రజలు కష్టపడుచున్నారు. ఇటువంటి పరిస్థితిలో ఈ నల్లల వలన ఏ మాత్రముఉపయోగము లేకపోతున్నది. కావున ప్రభుత్వము వారు గమనించి వాటిని బాగుచేయించి తగు విధముగా నీరు సప్లయి చేయుచాలని విజ్ఞప్తి.

డి. అనంతచారి
రామగిరి
నల్లగొండ.

* * *

ఉద్యాల గ్రామంలో పారిశుధ్యం

అయ్యా,

ఆత్మకూరు జాలూకా ఉద్యాల గ్రామంలో పారిశుధ్యం పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నది. గ్రామంలోని హరిజనవాడలో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నది. మూడు వంచవర్ష పర్యాణాధికలను అమలుపరచిన అనంతరం కూడా గ్రామాలు అభివృద్ధికాకపోవడం శోచనీయం, గత 16 సంవత్సరాలలో మూడు చేదర జావులను మాత్రం పంచాయితీ జారుచేయించినది.

పంచాయితీ అధికారులు పెంటనే గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించి, రోడ్ల వెంక్క శాలువలు తవ్వించి పారిశుధ్యం పరిస్థితి మెరుగుపరచడానికి కృషిచేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉద్యాల: వి. రామసుందర్

* * *

తేరళ రాష్ట్ర ప్రభుత్వ అనుచిత నిర్ణయం

అయ్యా,

మీరు కేరళ ప్రభుత్వ విచిత్ర నిర్ణయాన్ని గూర్చి వ్రాసిన సంపాదకీయం ఎంతో సమంజసంగా ఉన్నది. వాస్తవానికి బహుభాషా పెరుగుదల సమస్య అనేది ఒక కేరళలోని శ్రీ ఉద్యోగుల వరకే పరిమితమై యుండలేదు. ఇది అఖిల భారత సమస్య. అతిముఖ్యమైనజాతీయ సమస్య అయినప్పటికీ దేశంలోనినాయకులూ, రాష్ట్రజ్ఞులూ యీ సమస్యను పరిష్కరించలేక సతమతమైపోతున్నారు మత విశ్వాసాలు అడ్డువచ్చి యీసమస్య పరిష్కారానికిఒక దారితెన్నూ లేకుండా చేసి వేస్తున్నాయి. ఇలాంటిసమయంలో త్వరపడి ఒక నిర్ణయం తీసుకోవడం, దాన్ని వెంటనే అమలుపరచటానికి సిద్ధపడడం నిజంగా విడ్డూరమే అనిపించుకొంటుంది. కేరళ ప్రభుత్వం యీ నిర్ణయాన్ని అమలుపరుస్తే యీ విడ్డూరాన్ని మించిన విడ్డూరాలే జరుగుతాయి. ఆఫీసులే మెట్రనల్ హోములౌతాయి. శ్రీ ఉద్యోగులు మెట్రనల్ లీవులు దరఖాస్తు చేయకూడదు. చేసినా అధికార్లు వాటిని మంజూరు చేయకూడదు! అలాంటప్పుడు లేడీ లైబ్రేరియన్లు క్లర్కులు చేయవలసిన దేమిటి?

కేరళ ప్రభుత్వం యీ అనుచిత నిర్ణయాన్ని బుట్టదాఖలా చేయడం కూడా అవసరం. ఏ జరుగుతుందో వేచి చూడవలసినదే.

"విజయశ్రీ"
సికిందరాబాదు

విజయవాడలో బియ్యం సరఫరాకు అదనపు డిపోలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 29

విజయవాడలో బియ్యం సరఫరాకు గాను అంతకుముందు ఉన్న 16 డిపోలుగాక అదనంగా, సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్స్ 12 డిపోలను స్థాపించారు ప్రతి డిపోనుండి రోజుకు 1000 పౌన్లు బియ్యం మనిషికి ఏ కిలోల చొప్పున సరఫరా చేస్తున్నామని స్టోర్స్ అధ్యక్షులు చెప్పారు.

కృష్ణాపురం యువజన సంఘ వార్షికోత్సవం

కృష్ణాపురం, డిసెంబర్, 29

కృష్ణాపురం యువజన సంఘ ప్రథమ వార్షికోత్సవానికి ఈ నెల 31 వ తేదీన మునుగోడు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కె. రామకిష్టారెడ్డి ప్రారంభం చేస్తారు. సమావేశానికి శ్రీ ఎస్. పాండుపరావు అధ్యక్షత వహిస్తారు.

ఈ సందర్భంలో ఉదయం ఆటల పోటీలు, సాయంకాలం స్పోర్ట్సు జరుగుతాయి.

వార్తాలేఖ

హిందూస్తాన్ యంత్ర పరికరాల సంస్థ కార్యకలాపాలు

హిందూస్థాన్ యంత్రపరికరాలసంస్థ సనాతనాబాదులో నిర్మిస్తున్న ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభోత్సవం బోమవారం రాష్ట్ర ముఖ్య మంత్రిచే జరుపబడింది. ఈ నెలలో ఉత్పత్తి ప్రారంభోత్సవం జరుపుకున్న కేంద్ర భారీ పరిశ్రమలలో ఇది రెండవది. ఈ సంస్థ తయారు చేసే ప్రత్యేక యంత్రాలు, పరికరాలు మన దేశ పరిశ్రమలలో వివిధ యంత్రాలను నడిపేందుకు అవసరమైన పరికరాల విషయంలో స్వయం సమృద్ధి లక్ష్యం అందుకోవ దానికి తోడ్పడతాయి. ప్రస్తుత ఏర్పాట్లప్రకారం యీ ఫ్యాక్టరీలో తయారయ్యే పరికరాల విలువ 1969-70వాటికి సంవత్సరానికి ఐదు కోట్ల రూపాయలు ఉంటుంది. రెండవ స్థాయిలో యీ ఉత్పత్తి రెండింతలయి పదికోట్లరూపాయల విలువగల యంత్ర పరికరాలు తయారు కావడతాయి.

హిందూస్థాన్ యంత్ర పరికరాల సంస్థ వివిధ ప్రాంతాలతో ఎర్పాటు చేస్తున్న కర్మాగారాలలో హైదరాబాదు కర్మాగారం ఐదవది. దీనిప్రధాన కర్మాగారం 1954లో బెంగుళూరులో ఏర్పాటుచేయబడింది. అటు తరువాత మరొక కర్మాగారం బెంగుళూరులోనూ మరి రెండు కేరళ, పంజాబ్ రాష్ట్రాలలోనూ ఏర్పాటయినాయి. హైదరాబాదులో నిర్మించబడిన కర్మాగారానికి రాష్ట్ర ప్రభుత్వం 860 ఎకరాభూమి నిఖరీదు లేకుండా యీయడం జరిగింది. ఇతర సౌకర్యాలన్నీ ఏర్పాటు చేసింది. ఇంత వరకు పడున్నరకోట్ల రూ. ల ఖర్చుతో తయారయిన కర్మాగారంలో ఉత్పత్తి గరిష్ట స్థాయి ని అందుకునేటప్పటికి 8,000 మంది సిబ్బంది శ్రామికులు మొదలుకొని ఇంజనీర్ స్థాయి వరకు దానిలో పని చేస్తారు. దానిలో తయారు చేసే పెద్ద యంత్రాలకు అవసరమయ్యే చిన్న యంత్రాలు, ఇతరపరికరాలను తయారు చేసే చిన్న రకపు పరిశ్రమలు, అనుబంధ పరిశ్రమలు మొదటి స్థాయిలో 20. రెండ స్థాయిలో 30, మొత్తం 50 ఏర్పాటయ్యేందుకు సదుపాయాలు చేయబడ్డాయి.

ఇట్టి భారీ పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధి! పరిశ్రమాభివృద్ధికి దోహదంగా ఉండటమే కాక వివిధ పరిశ్రమలకు విదేశాల నుండి దిగుమతి చేసుకోవలసి వస్తూన్న యంత్ర పరికరాలన్నీ దేశంలో నే తయారు చేసేందుకు. వాటి దిగుమతికి ఇప్పుడు ఏటేటా ఖర్చు పెట్ట వలసి వస్తూన్న కోట్ల రూపాయలు దేశీ మారకం ఆదాచేసుకునేందుకు తోడ్పడుతుంది. అవసరమయిన యంత్ర పరికరాలను, యంత్రాలను స్వదేశీ ఇంజనీరింగ్ నిపుణులు, శాస్త్ర నిపుణులు తయారు చేసేందుకు శిక్షణ పొందేందుకు అవకాశాలు ఏర్పడతాయి. అది ముప్పుందు దేశాభ్యుదయానికి ప్రత్యేక లాభకారిగాఉంటుంది. హైదరాబాద్ కర్మాగార నిర్మాణం పూర్తిగా స్వదేశ సాంకేతిక నిపుణుల ద్వారానే జరగడం ప్రత్యేకంగా కొనియాడదగ్గ విషయం హైదరాబాదు ఫ్యాక్టరీ ప్రారంభంచేస్తూ దాని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యస్. యమ్ పాటిల్ పోయిన సంవత్సరం వరకు యంత్రకర్మాగార ఫ్యాక్టరీలు గణనీయమయిన లాభాలు సంపాదించినవని, ఎక్కువ మొత్తం అభివృద్ధి విస్తరణ కార్యక్రమాలకు ఉపయోగించడం జరిగినదని, ఏ ఇతర పబ్లిక్ రంగ పరిశ్రమ చేయలేని విధంగా మాటికి 10 వందల లాభాలు పంచిపెట్ట గలిగిందని చెప్పి యీ సంవత్సరం కంపెనీ లాభాలు తగ్గే పరిస్థితి ఏర్పడినదని. దానిని తొలగించేందుకు కొన్ని పథకాలు ఆలోచనలో ఉన్నాయనిఅన్నారు. వాటిలో కంపెనీ వివిధ రకాల యంత్రాలను తయారు చేయడంలో ప్రత్యేక శ్రద్ధవహించడం తయారయిన వాటిని విక్రయించ వరకు విదేశాలకు ఎగుమతి చేసేందుకు ప్రత్యేక ప్రయత్నం చేయడం, క్రొత్త సమూహాలపై యంత్రాలను తయారు చేయడం దేశంలో వివిధ పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వాటి హిందూస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారం, హిందూస్థాన్ విద్యుచ్ఛక్తి యంత్ర కర్మాగారం, ఇతర కేంద్ర భారీ పరిశ్రమలు ఆంధ్ర రాష్ట్రంలో నిర్మించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక భాగ్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్రంలో ఉద్యోగ వనరులు ఎక్కువ కావడానికి ఏర్పడిన అవకాశాలను రాష్ట్ర ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వినియోగించుకొని అవి అయప్రదంగా నడపబడేందుకు అన్ని విధాలా తోడ్పడేందుకు సిద్ధంగా ఉండటం అవసరం.

విశ్వవిద్యాలయ చట్టాల సవరణ బిల్లులపై సంప్రదింపుల

మాంగనీస్ ఖనిజం ఎగుమతి రెట్టింపు కాగల అవకాశం

బొంబాయి, డిసెంబర్ 29 (పిటిఐ)

చేతి తయారీ వస్తువులను, మాంగనీస్ ఖనిజాన్ని మరింతగా ఎగుమతి చేయడానికిగాను వాణిజ్య బోర్డు నిన్న కొన్ని సిఫారుసులను ఇచ్చారు చేసింది. ఆఫ్రికా దేశాల రేవులకు కొత్త షిప్పింగ్ సర్వీస్‌ను ప్రారంభించడంతో సహా ఆఫ్రికా దేశాలతో ఎగుమతి-దిగుమతి వాణిజ్యాభివృద్ధికి ఉద్దేశించిన పథకాలను కూడా బోర్డు ఆమోదించినది.

బోర్డు 22వ సమావేశానికి కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయ్ షా అధ్యక్షత వహించారు.

దిగుమతులకు లైసెన్సులు ఇవ్వడం వంటి చర్యలద్వారా మన దేశంలో ఉత్పత్తి అయిన సరకుల ఎగుమతిని నిరుత్సాహపరచడం జరగదని ప్రభుత్వం తరపున శ్రీ షా బోర్డు సమావేశంలో హామీ ఇచ్చారు. ఎగుమతులను ప్రోత్సహించడానికి ఉద్దేశించిన పథకాలు దీర్ఘకాలిక ప్రాతిపదికపై కొనసాగగలవని శ్రీ షా ప్రకటించారు.

దీర్ఘకాల ఎగుమతి అవసరాలదృష్ట్యా వ్యవసాయసరకుల ఉత్పత్తి పెంచవలసిన అగత్యం ఎంతైనా ఉన్నదని బోర్డు అభిప్రాయపడినది.

ప్రత్యేకానికి తగినవిధంగా జరిగే పక్షంలో మాంగనీస్ ఖనిజం ఎగుమతిని రెట్టింపుచేయడానికి అవకాశాలుకలవని బోర్డు ఆశాభావం ప్రకటించినది.

నల్లకుంటలో రేడియో శ్రోతల క్లబ్ స్థాపన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 29

నల్లకుంటలో శ్రీ మండలి పేరిట వచ్చాపైన రేడియో శ్రోతల క్లబ్‌కు రేడియో అక్కయ్య శ్రీమతి ఎన్ కామేశ్వరి ప్రారంభోత్సవం చేసారు. క్లబ్ పాలకవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు. అధ్యక్షురాలు శ్రీమతి సులోచనారెడ్డి, కార్యదర్శి కుమారి శె. జయశ్రీ, కోశాధికారి కుమారి ఎ. సులోచన.

వి. బి. రాజు బోధన్ పర్యటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నిజామాబాద్, డిసెంబర్ 29

ఆర్. టి. సి. అధ్యక్షులు శ్రీ వి.బి. రాజు ఇటీవల జిల్లాలో పర్యటన జరిపిన సందర్భంలో ఆదివారంనాడు బోధన్‌కు వచ్చారు. ఆదివారం ఉదయం బోధన్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. దేశంలోని ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెస్‌వాదులపై గల బాధ్యతలను ఆయన వివరించారు.

శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కె.వి.రెడ్డి, బోధన్ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎం. శ్రీనివాసరావుకూడా సభకు హాజరైనారు.

తెలుగునాటకసమితి నాటక పోటీలు

హైదరాబాద్, డిసెంబర్ 29

హైదరాబాద్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయంవారి తెలుగు నాటక సమితి జనవరి 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు, రవీంద్ర భారతిలో నాటక పోటీలు జరుపుతారు. రాష్ట్రఆర్థికమంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి ఈ పోటీ ప్రదర్శనలకు ప్రారంభోత్సవం చేస్తారు.

జనవరి 4వ తేదీన సికిందరాబాద్ ఆర్. ఎం. ఎస్. వారి "శ్రీకృష్ణ రాయబారం", హైదరాబాద్ ఆర్. పి. ఎఫ్. కార్యాలయం వారి "ప్రదర్శనము", హైదరాబాద్ డి. ఎ. ఎ. పి. అండ్ టి. వారి "అభాగ్యులు" అను నాటకాలు ప్రదర్శంపబడతాయి. 5వ తేదీన సెన్సస్ డిపార్టుమెంటువారి "వాన వెలిసింది", పి. యం. జి. కార్యాలయంవారి "అంతా ఇంతే" హైదరాబాద్ ఆకాశవాణి కార్యాలయంవారి "అనంతం", డి. ఎం. టి. ఆఫీసువారి "మంచుతెరలు" అనే నాటకాలు; 6వ తేదీన సెంట్రల్ రైల్వే సిబ్బందివారి "అవస్థలాలు", టి. ఎన్. ఎస్. ఎ. జి. కార్యాలయం వారి "పరీక్ష", ఇ. ఎం, ఇ. సెంటర్ వారి "కర్ణ సందేశం" నాటకాలు ప్రదర్శితమవుతాయి. పోటీలలో గెలుపొందినవారికి రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు బహుమతి ప్రదానంచేస్తారు.

మధ్య ప్రాచ్యంలోని సమితి దళాలకు భారతీయ అధిపతి

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, డిసెంబర్ 29 (రాయిటర్)

ఐక్యరాజ్యసమితి కార్యదర్శికి సైనిక సలహాదారుగా ఉంటున్న మేజర్ జనరల్ ఇంద్రజిత్ రిఖయేను మధ్య ప్రాచ్యంలోని ఐక్యరాజ్యసమితి అత్యవసర దళాలకు అధిపతిగా నియమించారు. వచ్చే ఫిబ్రవరి 1వ తేదీన ఆయన బాధ్యతలు తీసుకొంటారు.

అనంతపురం జిల్లాలో మహబూబ్‌నగర్ విలేకరుల పర్యటన

అనంతపురం, డిసెంబర్ 29

మహబూబ్‌నగర్ జిల్లా పత్రికావిలేకరులు సమాచార పౌరసంబంధశాఖవారి ఆధ్వర్యాన అనంతపురం జిల్లాలో పర్యటన జరిపారు. స్థానిక పత్రికావిలేకరుల సంఘమువారు, జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ కె. వి. వేమారెడ్డి వారికి ఆల్పాహార విందు చేశారు.

తాష్కెంట్ సమావేశం సందర్భంగా ప్రత్యేకవార్తాసౌకర్యాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 29

తాష్కెంట్‌లో ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ లమధ్య జరిగే చర్చలగురించి వార్తలు పత్రికలకు సకాలంలో అందివ్వటానికి ఓవర్ సీస్ కమ్యూనికేషన్స్ సర్వీస్, ప్రత్యేక యేర్పాట్లను చేసింది. సందేశాలు ప్రసారం చేయటానికి వీలుగా తాష్కెంట్ న్యూఢిల్లీల మధ్య సరాసరి రేడియో, టెలిఫోన్, టెలిప్రింటర్ సంబంధాలు. రేడియో ఫోటో సర్క్యూట్లు యేర్పాటుచేసారు. ప్రస్తుతానికి న్యూఢిల్లీ, మాస్కో మధ్య మాత్రమే ఇటువంటి ఏర్పాటువుంది.

సరాసరి సర్క్యూట్లను యేర్పరచటం వలన ఓవర్ సీస్ కమ్యూనికేషన్స్ సర్వీస్ తాష్కెంట్‌లో సరాసరి రేడియో టెలిఫోన్ సంబంధాన్ని యేర్పాటు చేయగలిగింది. టెలిప్రింటర్ మార్గాలు రెండు 1966 జనవరి 8 నుంచి పని చేయవారంభిస్తాయి. ఇవి రోజంతా పనిచేస్తాయి. తాష్కెంట్ నుంచి ఢిల్లీకి రేడియో ఫోటోలను కూడా సరాసరి పంపటానికి వీలౌతుంది.

చార్జీల విషయంలో మాస్కోకు ఉద్దేశించిన వాటికీ వీటికీ ఏ విధంగానూ తేడావుండదు. అంటే మూడు నిమిషాల సేపు మాట్లాడటానికి టెలిఫోన్ కాల్ ఒక్కొక్కరికి 45 రూపాయలు చొప్పునా 150 చదరపు సెంటీమిటర్లు వైశాల్యకి గల రేడియో ఫోటో ఒక్కొక్కదానికి 47 రూపాయలు చొప్పునా పత్రికలకు ఉద్దేశించిన టెలిగ్రాములకు మాటకు 2 పైసలు చొప్పునా తీసుకుంటారు.

అమెరికాకు కంబోడియా హెచ్చరిక

నామ్‌పెన్, డిసెంబర్ 29 (ఎ.ఎఫ్.పి)

వియత్నామ్‌లోని అమెరికా సైన్యాలు కాంబోడియా సరిహద్దులలో ప్రవేశించిన పక్షంలో కాంబోడియా సేవలు త్రిప్పికొట్టగలవని ప్రకటించే తీర్మానాన్ని కాంబోడియా జాతీయ కాంగ్రెస్ ఆమోదించినది.

కాంబోడియాలోనికి చొచ్చుకువచ్చిన పక్షంలో దురాక్రమణదారుని భూభాగాన్ని కాంబోడియా సైన్యాలు ఆక్రమించుకోవడానికి యీ తీర్మానం అధికారమిస్తున్నది.

అవసరమని భావించిన పక్షంలో వియత్నాంలో గెరిల్లాలనుకాంబోడియాలోనికి తరిమికొట్టడానికి దక్షిణ వియత్నామ్‌లోని అమెరికా సైన్యాలకు అధికారం ఇచ్చారనే అమెరికా ప్రతినిధి దృపీకరణపై కాంబోడియా యీ చర్య గైకొన్నది.

తాడికొండ సమితి బడ్జెట్ సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, డిసెంబర్ 29

తాడికొండ పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం శ్రీ విప్పర్ల శివరామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. 65-66 సవరణ బడ్జెట్, 66-67, బడ్జెట్ అంచనాలను, ఈ సమావేశంలో అంగీకరించడం జరిగింది. బిల్డింగ్ మార్గాలు రెండు పని చేయవారంభిస్తాయి. ఇవి రోజంతా పనిచేస్తాయి. తాష్కెంట్ నుంచి ఢిల్లీకి రేడియో ఫోటోలను కూడా సరాసరి పంపటానికి వీలౌతుంది.

ఇందులో విద్యా విషయస్ ప్రాధాన్యత దృష్ట్యా అన్ని ఇతర పద్దులకంటే ప్రాథమిక విద్యకు రు 5,72000 కేటాయించబడింది. రైతులకు ఋణాల నిమిత్తం రు 308500. మంజూరు చేశారు.

రక్షణనిధికి విరాళాలు

సమితి సిబ్బంది ఉపాధ్యాయులు కలిసి రు 1700-, సమితి సభ్యులు రు 190- విరాళాలద్వారా రు 400- జాతీయ రక్షణనిధికి పంపులు చేసినట్లు బి. డి. ఓ. శ్రీనివాసరావు తెలియజేశారు.

యుద్ధవిరమణను ఉభయ దేశాలు ఉల్లంఘిస్తున్నవని మండలికి థాంట్ నివేదిక

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, డిసెంబర్, 29 (రాయిటర్)

భారత పాకిస్తాన్ దేశాలు, యుద్ధ విరమణను అనేకసార్లుఉల్లంఘించాయని ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ఉథాంట్ ఒక నివేదికను భద్రతా మండలికి సమర్పించారు. నివేదికలో, ఉథాంట్ ఉభయదేశాలను విమర్శించారు.

అయన నివేదికలో, సైనికఉపసంహరణను గురించి ప్రస్తుతం జరుగుతున్న సంప్రదింపుల ప్రసక్తి తీసుకురాలేదు. మరతుపాకులతోనూ, ఫిరంగులతోనూ కాల్పులు జరిపి ఉభయ దేశాలు 56 సార్లు యుద్ధవిరమణనుఉల్లంఘించాయని ఉథాంట్ తన నివేదికలో పేర్కొన్నారు.

మధ్య ప్రాచ్యంలో పాక్ విషప్రచారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 (యు.ఎస్.ఐ)

భారతదేశానికి వ్యతిరేకంగా మధ్య ప్రాచ్యంలో తన ప్రచార విభాగాలలో పాకిస్తాన్ నీతి నియమాలు పాటించకుండా ప్రవర్తిస్తోందని, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్. జి. దుబే నేడు ఇక్కడ చెప్పారు.

ఇటీవల మధ్య ప్రాచ్య దేశాలలో పర్యటించి వచ్చిన పార్లమెంటరీ ప్రతినిధి వర్గంలో శ్రీ దుబేకూడా సభ్యులు. ఈ దేశాలలో ఇండియా తన ప్రచారాన్ని పటిష్ఠం చేయాలని శ్రీ దుబే సూచించారు.

దక్షిణ వియత్నామ్ ప్రజలకు అమెరికన్ల క్రిస్మస్ కానుకలు

సాన్ ఫ్రాన్సిస్కో, డిసెంబర్ 29

అమెరికా ప్రజలు క్రిస్మస్ కానుకలను రైలు కార్యక్రమం పరంగా దక్షిణ వియత్నామ్ ప్రజలకు ఇచ్చిన రకరకాల కానుకలు వారికి చేరటం ప్రారంభమైంది. ఆహార పదార్థాలు, వస్త్రాలు, పాఠశాలలు, ఆట వస్తువులు, పనివారి పరికరాలు వగైరా అనేక రకాల కానుకలు ఇందులో ఉన్నాయి.

క్రిస్మస్ పండుగ ముందు రోజున సాన్ ఫ్రాన్సిస్కో ఇంటర్నేషనల్ విమానాశ్రయంనుంచి నౌకాదళం జాలూరు రవాణా విమానం ఒకటి ఈ సరుకులు వేసుకొని వెళ్ళింది, డానాంగ్‌లో అమెరికన్ నావికులు వీటిని వంచిపెట్టారు. అదేరోజున ఎస్.ఎస్. మార్క్లాక్ హాక్ అనే నౌకమీద ఎలామిదా (కాలిఫోర్నియా) స్కూలుపిల్లలు సేకరించిన కానుకలను ఎక్కించారు. ఈ నౌక కూడా దక్షిణ వియత్నామ్‌కి వెళ్లనుంది.

దేశం అంతటా ప్రజలనుంచి సేకరిస్తున్న కానుకలలో ఎక్కువ భాగం క్లియర్ ఫీల్డ్ (యూటా)లో ఒక సప్లయి డిపోలో నిల్వ పెడుతున్నారు. వీటినితరువాత వసంత కోస్తా రేవులనుంచి దక్షిణ వియత్నామ్‌కి పంపిస్తారు.

అమెరికన్ జూనియర్ చాంబర్ ఆఫ్ కామర్స్ వాణిజ్య యువకుల సంఘం, డెమొక్రాటిక్ యువజన సంఘం, రిపబ్లికన్ యువజన సంఘం కలిసి ఈ సేకరణ కార్యక్రమం తలపెట్టాయి. ఈ కానుకలు 16 కోట్ల 50 లక్షలమంది పిల్లలకు అందుతాయని అంచనా.

ఒక గూడ్సురైలు దేశం ఈకొనమంచి ఆ కొనవరకు పయనించి ఈ విరాళాలు అందుకొన్నది. విరాళాలు పెరగటం వల్ల ప్రతి స్టేషన్‌వద్ద ఆదరంగా పెట్టెలు తగిలించుకుంటూ వచ్చారు.

విమానం బయలుదేరేముందు సాన్ ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో జరిగిన లాంఛన ఉత్సవంలో అమెరికాలో దక్షిణ వియత్నామ్ రాయబారి పూ ఫాన్ ఖాయ్ ఈ కానుకల విరాళాలు పంపుతున్నందుకు సంతోషం ప్రకటించారు. "ఇది అత్యంత సద్భావ సూచన" అన్నారాయన.

"ఇది గొప్ప విజయం మా దేశానికి సహాయ పడటానికి మీ దేశంలో అన్ని రంగాలకు చెందిన ఇంతమంది సద్భావయుతులు లేచి కలిపాడు. మా దేశం పట్టించడంలో అత్యంత పీడిత దేశమని గుర్తించారనటానికి అది నిదర్శనం" అన్నారు.

"స్వాతంత్ర్యం ఎంత విలువైనదో మిగతా అందరికంటే మాకు తెలుసు ఎంత మూల్యమైనా చెల్లించటానికి సిద్ధంగా ఉన్నాము వియత్నామ్ తరపున ఈ కానుక విచ్చిన వారందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము" అన్నారాయన.

ఆఫ్రికాలో విలేకరుల నియామకానికి హెడా సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 29 (పి.టి.ఐ)

మన దేశ పత్రికలలో ఆఫ్రికా గురించిన వార్తలు చాలా తక్కువ వస్తాయని ఆ దేశాల ప్రజలు భావిస్తున్నారనీ, ఆ దేశాలతో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలనీ శ్రీ హెచ్. సి. హెడా అన్నారు.

ఉగాండా, సైబీరియా, కెన్యా మాలి మొదలైన దేశాలలో పర్యటించి వచ్చిన అనంతరం పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు. బ్రిటిష్, ఫ్రెంచి సంస్థల నుండి మనకు ఆఫ్రికా వార్తలుచేరుతాయి. మన వైఖరిని పత్రికమంగా ప్రతిఫలింప చేయడానికి ఆ సంస్థలేఅటంకంగా ఉన్నాయి. అందువల్ల మన వార్తా సంస్థలు, పత్రికలూ ఆఫ్రికా దేశాల రాజధాని నగరాలలో విలేకరులను నియమించాలని ఆయన సూచించారు.

'అధిష్ఠానవర్గ వైఖరి కాకోడ్కర్ అదృశ్యానికి కారణం కావచ్చు'

పి.ఎస్.పి. నాయకుడు శివప్ప ప్రకటన

బొంబాయి, డిసెంబర్ 29 (పిటిఐ)

గోవా సమస్యపై కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ప్రదర్శించిన వైఖరివల్ల అసంతృప్తి చెందే గోవా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తం కాకోడ్కర్ ఎవరికీ కనిపించకుండా ఎక్కడకో వెళ్ళి ఉండవచ్చునీ లేదా 'ఆత్మహత్య'కు తలపడి ఉండవచ్చుని మైసూర్ అసెంబ్లీలోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ శివప్ప నిన్న ఇక్కడ అన్నారు.

మైసూర్‌లో చాలా మంది అవిధంగా భావిస్తున్నారనీ, మైసూర్ పత్రికలలో వచ్చిన వార్తలను బట్టే తాను పై విధంగా చెప్పానని ఆయన అన్నారు. అంతకుమించి, మహారాష్ట్ర ప్రభుత్వంపై కానీ, బొంబాయి పోలీసులపై కానీ ఆరోపణలు చేయడం తమ ఉద్దేశ్యం కాదని ఒక విందులో ప్రసంగిస్తూ ఆయన వివరించారు.

విజయవాడ సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్స్‌కు నూతన అధ్యక్షుడు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్ 29

ఇటీవల ఇక్కడి సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్స్ కార్యవర్గ సమావేశంలో జరిగిన ఎన్నికలలో శ్రీ కోగంటి బసవయ్య అధ్యక్షులుగాను, శ్రీ వెలిగేటి రామయ్య ఉపాధ్యక్షులుగాను ఎన్నికయ్యారు. సమావేశానికి శ్రీ కోటసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. మాజీ అధ్యక్షుడు శ్రీ జి.ఎస్. రాజు స్టోర్సుకు చేసిన సేవను అభినందిస్తూ తీర్మానం ఆమోదించారు

ఇండియాలో బ్రిటిష్ సమాచారశాఖకు కొత్త డైరెక్టర్

లండన్ డిసెంబర్ 29

ఇండియాలో బ్రిటిష్ ఇన్‌ఫర్మేషన్ సర్వీసెస్ కొత్త డైరెక్టర్ శ్రీ ఆర్. మెక్ పి. సాంపిల్స్ ఇటీవల న్యూఢిల్లీలో తన పదవిలో చేరినాడు. శ్రీ సాంపిల్స్ దంపతులు బాబావు పది సంవత్సరాల తరువాత ఇండియాకు తిరిగి వచ్చినారు.

ఆదిలో బొంబాయిలో ఆర్థిక వ్యవహారాల విభాగం సమాచారశాఖాధికారిగానూ, ఆతరువాత 1952న్యూఢిల్లీలో ప్రధాన సంపాదకుడుగానూ, 1958 నుంచి 1956 వరకూ డెప్యూటీ డైరెక్టరుగానూ ఇండియాలో బి. ఐ. ఎస్. శ్రీ సాంపిల్స్ 1949 నుంచి 1956 వరకూ పనిచేసినారు. 1959 నుంచి కెనడాలో బ్రిటిష్ ఇన్‌ఫర్మేషన్ సర్వీసెస్ డైరెక్టర్‌గా పనిచేసి ఇప్పుడు ఇండియాకు వచ్చారు. ఇంతకుపూర్వం 1956 నుంచి 1959వరకూ పాకిస్తాన్‌లో బి. ఐ. ఎస్. డైరెక్టరుగా పని చేశారు.

కెలబాల్ మెక్ కార్ట్ని సాంపిల్స్ జననం 1918లో విద్యాశిక్షణ రైల్ గ్రామర్ సక్సాల్, రివర్ పూల్ విశ్వవిద్యాలయంలో.

1940 నుంచి 1946 వరకూ ఆర్. ఎస్.పి.ఆర్.లో పనిచేసినారు. 1942లో ఇంగ్లీషు ఛానల్ లో జర్మనీ యుద్ధనౌకల నిరోధానికి నిర్వహించిన వీరోచిత పాత్రకు బహుమతిగా శ్రీ సాంపిల్స్‌కు డి. ఎస్. ఓ. లభించినది. 1946 నుంచి 1948 వరకూ లండన్‌లో కేంద్ర సమాచార కార్యాలయంలో పనిచేసినారు. 1963 జనవరిలో వారికి ఓ. బి. ఇ. లభించినది.

భద్రాచలం సమితి సమావేశం నిలుపుదలకు ఉత్తర్వు

హైదరాబాద్, డిసెంబర్ 29 (పి.టి.ఐ)

భద్రాచలం పంచాయతీ సమితిఅధ్యక్షురాలుశీమతివాణిరమణరావుపై ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మానంపరిశీలించడానికి జనవరి 5వ తేదీనాడుజరపడానికి నిర్ణయించిన భద్రాచలం పంచాయతీ సమావేశం జరుపకూడదని,ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె.వి.ఎల్ నరసింహం నేడు స్టే ఉత్తరువు జారీ చేశారు.

శ్రీమతివాణిరమణరావుచాబలు చేసిన రిట్ దరఖాస్తుపై, ఈస్టే ఉత్తరువు జారీయైంది.

ఆకాశవాణి శుక్రవారం 31-12-1965

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 అంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 లలిత సంగీతం 7-30 గాంధీమార్గము 7-45 ఎస్. ఎ. మహదీకర్ 8-15 సంకీర్తనం 8-30 షేక్ హుసేన్ క్లారినెట్ 9-00 ప్రసార సమాప్తి.

11-45 మాధ్యమిక పాఠశాలకు (ఉర్దూ) (విజయవాడ నుండి రిలే) 12-05 ప్రసార సమాప్తి,

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే) 1-00వనితావాణి విజయవాడనుండి రిలే 1-30 అంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 చిత్ర సీమ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 రాజేశ్ శంకర్ క్లారినెట్ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం 6-00 అంగ్లంలోవార్తలు 6-05 పద్యపఠనం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష, ధరలు 7-30 హైదరాబాద్ బి వరె 9-00 అంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 హైదరాబాద్ బి వరె 10-30 అంగ్లములో వార్తలు 10-35 హైదరాబాద్ బి వరె 11-00 నేటి భావన, ప్రసార సమాప్తి జనగణమన

హైదరాబాద్-బి

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వరె 9-00 ప్రసార సమాప్తి.

(హైదరాబాదు మాత్రమే)

11-45 హైదరాబాద్ ఎ వరె 12-04 ప్రసార సమాప్తి.

12-30 హైదరాబాద్ ఎ వరె 2-00 గానమధ 2-30 ప్రసార సమాప్తి,

మ॥12-30 హైదరాబాదు ఎ వరె 2-00 గానమధ 2-30 ప్రసార సమాప్తి

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వరె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వరె 7-30 సంగీతోత్సవం (మద్రాసునుండి రిలే) 8-55 హైదరాబాద్ ఎ వరె 9-30 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే) 11-00 నేటి భావన జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, సుశ్రోదయం 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష నిలయ సిద్ధాంతము 8-00 ఆంగ్లంలో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ వరె 9-00 ప్రసార సమాప్తి.

11-45 మాధ్యమిక పాఠశాలలకు 12-04 రాష్ట్రగానం 12-15 వార్తలు-వ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 హైదరాబాద్ వరె 6-00 అంగ్లములో వార్తలు 6-05 వాద్య బృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం (హైదరాబాద్ నుండి రిలే) 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష ప్రకటనలు, దరలు 7-30 సంగీతోత్సవము (మద్రాసునుండి రిలే) 9-00 ఆంగ్లంలో వార్తలు 9-25 విరామ సంగీతం 9-30 సంగీతోత్సవం (మద్రాసునుండి రిలే) 11-55 ఆంగ్లములో వార్తలు 12-00 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి

భక్తుల తలనీలాల ఎగుమతి ద్వారా విదేశ ద్రవ్యార్జన

తిరుపతి దేవస్థానానికి కేంద్రం సూచన

తిరుపతి, డిసెంబర్ 29 (పి. టి. ఐ)

జట్టును ఎగుమతి చేయడం ద్వారా సంవత్సరానికి ఇరవై నుండి పాతిక లక్షల రూపాయల వరకూ తిరుపతి దేవస్థానానికి ఆదాయం లభించ గలదని, ప్రభుత్వానికి కొంత విదేశ మారక ద్రవ్యం లభించగలదనీ భావిస్తున్నారు.

వేంకటేశ్వర స్వామికి అనునిత్యమూ వేలాది మంది భక్తులు తమ తలనీలాలను సమర్పిస్తారు. వీటిలో అందమైన శిరోజాలకు పశ్చిమ రాజ్యాలలో గిరాకీ బాగా ఉన్నదట. అక్కడ ఈ జట్టుతో విగ్గులు తయారు చేస్తారు.

ఈ విధంగాలభించిన శిరోజాలను ఇటీవలి వరకూ దేవస్థాన సిబ్బంది వర్గం వారు వేలం వేస్తూ వచ్చారు. దాని వల్ల సంవత్సరానికి 12 లక్షల రూపాయలు మాత్రమే లభించేది. అందువల్ల ప్రభుత్వ వాణిజ్య సంస్థ ద్వారా తలనీలాలను ఎగుమతి చేయడానికి ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఈ దేవస్థానానికి సూచించింది.

మన దేశంలోనే విగ్గులను తయారు చేసే ఫ్యాక్టరీని ఏర్పాటుచేసే కృషిలో సహకరించగలనని అమెరికాకు చెందిన ఒక సంస్థ సంప్రదించి ప్రకటించినట్టు తెలుస్తున్నది. అసలు దేవస్థానంవారే ఒక ఫ్యాక్టరీని ఏర్పాటుచేయాలని భావిస్తున్నారు.



విదేశములకు పోవు టాటా స్టీల్

సంవత్సరము సందనేకసార్లు ఓడలు జమైడ్ పూర్‌లో తయారగు కోణములు (angles), కుల్యలు (channels), కడ్డీలు (bars), దూలములు (joists) తదితర ఉక్కు పదార్థములు, ఇతర ఎగుమతియగు సామగ్రితో కలకత్తా రేవు నుండి సముద్రయానము చేసి తూర్పుఆఫ్రికా, మిడిల్ ఈస్ట్, ఫార్ ఈస్ట్ దేశములకు పోవును. ఈ ఉక్కు సామగ్రి దిగుమతి చేయు దేశముల యొక్క ఆర్థికాభివృద్ధి కెంతయో అవశ్యకము.

గత కొంత సంవత్సరములలో 30,000 అమ్మకాల కంటె అధికముగా ఉక్కు పదార్థములను టాటా స్టీల్ వారు ప్రపంచమునకే అమోదింపబడిన కమర్షియల్ అండ్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్స్ లిమిటెడ్ (CIEL) ద్వారా ఎగుమతి చేసి రూ. 1.15 కోట్లకు పైగా ఫారిన్ ఎక్స్చేంజ్ మన దేశమునకు అర్జించిరి.

క్రమక్రమాభివృద్ధి చెందుచున్న ఈ ఎగుమతులు ప్రణాళికానుసారముగా అభివృద్ధి చెందే మన పరిశ్రమలకు అయావు పట్టయిన ఫారిన్ ఎక్స్చేంజ్ అర్జనను పెంపొందించుటకు టాటా స్టీల్ వారు దోహదము నిచ్చుచున్నారని నిరూపించును.

టాటా స్టీల్

TATA STEEL



కొత్త టైరా టివియస్ రిట్రెడా?

ఏమో యజమానికే తెలియాలి!

మీవంటి వివేకవంతులే కాదు యజమాన్లు టైర్లను రిట్రెడ్ చేయించుకొని వాటివల్ల పూర్తి ప్రయోజనం పొందగోరుతారు. అయితే [illegible] టైర్లు వాడటం మీకు ఇష్టముండదు. టివియస్ రిట్రెడ్ టైర్లు కొత్తవిలాగే కనిపిస్తాయి. అవి రిట్రెడ్‌లని మీకు మాత్రమే తెలుసు.

టివియస్ ఇండియాలో రిట్రెడ్ చేసే సంస్థల్లో కల్లా పెద్దది.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (టివియస్)

మధురై - కోయంబత్తూరు - మద్రాసు - విశాఖపట్నం - ఎక్కడాలమ్ - తిరువనంతపురం.

అభివృద్ధిచెందుతున్న దేశాలలో ఉత్పత్తికి ఆర్థిక ప్రోత్సాహం

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు సాంఘిక పురోగమనంకోసం జరిపే పోరాటం చురుకుగా అభివృద్ధి అవుతూ వుండటమే ఈనాడు జరుగుతున్న ముఖ్య సంఘటన.

సాంఘిక పురోగమనానికి సంబంధించిన అత్యావసర సమస్యలను పరిష్కరించుకుంటూ, అభివృద్ధి చెందుతూన్న దేశాలు, తమ ఉత్పత్తికి ఆర్థిక ప్రోత్సాహాన్నిచ్చే మార్గాలను అన్వేషించే పనికి ఎక్కువ ప్రాధాన్యత నిస్తున్నాయి. ప్రభుత్వరంగం ప్రధానమైన స్థానాన్ని ఆక్రమించుకున్న దేశాలలో లేదా ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయ

ఎ. జెబ్రెయేవ్

డానికి అన్నిటికంటెఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుతున్న దేశాలలో ఈ ఆర్థిక ప్రోత్సాహం ప్రత్యేకించి అవసరం. ప్రయివేటు రంగంతో ప్రభుత్వ రంగం పోటీపడడానికి, ఆర్థిక హామీనిచ్చి అభివృద్ధి చేసుకోడానికి, శ్రామిక ఉత్పాదనశక్తిని ఎక్కువచేయడానికీ, జాతీయ ఆదాయాన్ని పెంపొందింపజేయడానికీ, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడానికీ, చాలినంత ఆర్థిక ప్రోత్సాహాన్నిచ్చే ఏర్పాటు వాటికి అవసరం.

ఉత్పత్తిని ఎక్కువచేయడానికి ఆర్థిక ప్రోత్సాహం ఎంత వుంటుంది అనేది ఈక్రింది విషయాలపై ఆధారపడి వుంటుంది. (1) పరిశ్రమలకు పాదార్థిక సహాయాన్నిచ్చే ప్రభుత్వాలకున్న ఆర్థిక అవకాశాలు. (2) వరలు, పన్నులు, రుణాలు, వేతనాలు, లాభాలు మొదలైన ఆర్థిక ప్రోత్సాహమిచ్చే సాధనాలను ఉపయోగించడంలో ఆ ప్రభుత్వాలకున్న శక్తిసామర్థ్యాలు పెట్టుబడిదారీ మార్గాన్ని లోనికిచ్చి, స్థైర్యంగా పెద్ద సాంఘిక ప్రాథమిక సంస్కరణలను ప్రవేశపెట్టి సోషలిజం వైపు పురోగమించే అవకాశాలను కలుగజేస్తున్న దేశాలలో ఉత్పత్తిలో ఆర్థిక ప్రోత్సాహాన్ని రకుగు చేయడానికి ఆ ప్రోత్సహదికై సాంఘిక సర్వతోముఖ త్వరితగతిని సాధించడానికి ఉత్తమమైన అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఈ ఆర్థిక ప్రోత్సాహం పొందుతున్న దేశాలలోని ప్రధాన ఆర్థికరంగాలన్నిటిలోనూ ఉత్పత్తిని ఎక్కువ చేసేదిగా వుండాలి. ముఖ్యంగా ప్రభుత్వపుత్పత్తి రంగంలోనూ, సహకార ఉత్పత్తి రంగంలోనూ చిన్న తరహా పరిశ్రమలలోనూ సరకుల ఉత్పత్తిని ఎక్కువ చేసేదిగా వుండాలి.

ప్రభుత్వ రంగానికిచ్చే ఆర్థిక ప్రోత్సాహానికి అది లాభసాటిగా వుండేటట్లు పనిచేసే పరిస్థితిలో వుండాలి ప్రభుత్వానికి చెందిన ప్రతి ఉత్పత్తి సంస్థ తనఖర్చులను తానే భరించి లాభాలను సంపాదించి పెట్టడమేగాక ఉత్పత్తిని ఎక్కువ చేయడానికి ఆదాయాన్ని పెంపొందించడానికి ఆ విధంగా దేశపు జాతీయఆదాయాన్ని ఎక్కువచేయడానికి మార్గాలను అన్వేషించడంలో ఆసక్తి కనబరచాలి.

ఈ "మూడవ ప్రపంచము" (తటస్థ దేశాలు) పెట్టుబడిదారీ పద్ధతిలోనే అభివృద్ధిచెందాలనివాదించే పశ్చిమబూర్జువా ఆర్థిక వేత్తలు ప్రభుత్వ యాజమాన్యం కిందనున్న సంస్థలు ప్రయివేటు యాజమాన్యం కిందనున్న అదేమాదిరి సంస్థల కంటె ఎక్కువ లాభాన్ని సంపాదించడానికి లేదా వాటికి తీసిపోని విధంగా ఆదాయం సంపాదించడానికిఅవకాశాలు లేవని వాదిస్తారు. వారి దరూకూడా చేసే వాదం ఏమంటే ప్రభుత్వ యాజమాన్యం అనేది ఒక విషవలయము. వ్యక్తికీగాని, ఆ సంస్థకుగానివుండే ఆర్థిక చొరవను అది చంపివేస్తుంది.

అయినప్పటికీ, సోషలిస్టు దేశాల ఆర్థికాభివృద్ధి అనుభవం ఈనిర్ణయాలు తప్పులని రుజువు చేస్తోంది. ఆదేశాలలో ఉత్పత్తి సాధనాలన్నీ సంఘపరమైనవున్నాయి. శ్రామిక ఉత్పాదనశక్తి, సాంఘిక పురోగమనము నిరంతరమూ ఎక్కువ అవుతున్నాయి. ఇప్పుడు సోషలిస్టు దేశాలలో, ఆర్థికమేనేజ్ మెంటును ప్లానింగును మెరుగుపర్చడానికీ, ఆర్థిక ప్రోత్సాహాన్ని రకుగు చేయడానికి ఆ ప్రోత్సహదికై సాంఘిక సర్వతోముఖ త్వరితగతిని సాధించడానికి ఉత్తమమైన అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఈ ఆర్థిక ప్రోత్సాహం పొందుతున్న దేశాలలోని ప్రధాన ఆర్థికరంగాలన్నిటిలోనూ ఉత్పత్తిని ఎక్కువ చేసేదిగా వుండాలి. ముఖ్యంగా ప్రభుత్వపుత్పత్తి రంగంలోనూ, సహకార ఉత్పత్తి రంగంలోనూ చిన్న తరహా పరిశ్రమలలోనూ సరకుల ఉత్పత్తిని ఎక్కువ చేసేదిగా వుండాలి.

ప్రభుత్వ రంగానికిచ్చే ఆర్థిక ప్రోత్సాహానికి అది లాభసాటిగా వుండేటట్లు పనిచేసే పరిస్థితిలో వుండాలి ప్రభుత్వానికి చెందిన ప్రతి ఉత్పత్తి సంస్థ తనఖర్చులను తానే భరించి లాభాలను సంపాదించి పెట్టడమేగాక ఉత్పత్తిని ఎక్కువ చేయడానికి ఆదాయాన్ని పెంపొందించడానికి ఆ విధంగా దేశపు జాతీయఆదాయాన్ని ఎక్కువచేయడానికి మార్గాలను అన్వేషించడంలో ఆసక్తి కనబరచాలి.

ఈ "మూడవ ప్రపంచము" (తటస్థ దేశాలు) పెట్టుబడిదారీ పద్ధతిలోనే అభివృద్ధిచెందాలనివాదించే పశ్చిమబూర్జువా ఆర్థిక వేత్తలు ప్రభుత్వ యాజమాన్యం కిందనున్న సంస్థలు ప్రయివేటు యాజమాన్యం కిందనున్న అదేమాదిరి సంస్థల కంటె ఎక్కువ లాభాన్ని సంపాదించడానికి లేదా వాటికి తీసిపోని విధంగా ఆదాయం సంపాదించడానికిఅవకాశాలు లేవని వాదిస్తారు. వారి దరూకూడా చేసే వాదం ఏమంటే ప్రభుత్వ యాజమాన్యం అనేది ఒక విషవలయము. వ్యక్తికీగాని, ఆ సంస్థకుగానివుండే ఆర్థిక చొరవను అది చంపివేస్తుంది.

అయినప్పటికీ, సోషలిస్టు దేశాల ఆర్థికాభివృద్ధి అనుభవం ఈనిర్ణయాలు తప్పులని రుజువు చేస్తోంది. ఆదేశాలలో ఉత్పత్తి సాధనాలన్నీ సంఘపరమైనవున్నాయి. శ్రామిక ఉత్పాదనశక్తి, సాంఘిక పురోగమనము నిరంతరమూ ఎక్కువ అవుతున్నాయి. ఇప్పుడు సోషలిస్టు దేశాలలో, ఆర్థికమేనేజ్ మెంటును ప్లానింగును మెరుగుపర్చడానికీ, ఆర్థిక ప్రోత్సాహాన్ని ఎక్కువ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకొనబడుతున్నాయి. దీనివల్ల, ఉత్పత్తి సంస్థల ఆర్థిక దోరవ ఇదివరకటికంటే ఎక్కువ అభివృద్ధి అవుతుంది. సాంఘికయాజమాన్యం క్రిందనున్న సంస్థలకు ఎక్కువ లాభాలు వస్తాయి. అని మొత్తం దేశం అంతటి ప్రయోజనాలను తీరుస్తాయి.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో చాలా చోటులో ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ అంతా మెరుగవుతున్నమాట నిజమే. అయినప్పటికీ, దాని సంస్కరణక్రమంగా పెరుగుతోందనే వేద నిర్వివాదాంశం పైన చెప్పినట్లుగా పాదనాలను ఉపయోగించుకోడానికున్న గొప్పఅవకాశాలనుబాగా వాడుకోవాలి. ప్రతి దేశం ప్రభుత్వ రంగం పెద్దదిగావున్న దేశాలలో ఇది జరగాలి. ప్రభుత్వం, గట్టి ప్లానింగు విధానాన్ని అనుసరించాలి. కొద్ది మంది ధనిక ముఠాల ప్రయోజనాలనుగాక యావత్తు ప్రజాసీకపు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలి. సంస్థల కార్యకలాపాలలో నిరంకుశ అధికార సిద్ధతలను సడలించి, ఆర్థిక కార్యకలాపాలలో సంస్థల అధిపతుల బాధ్యతలను ఎక్కువ చేయాలి. పైన చెప్పిన అవకాశాలను సార్థకంగా వినియోగించుకోవాలంటే ఈ చర్యలన్నీ తప్పనిసరి అవుతాయి.

వ్యవసాయ ఉత్పత్తి

జాతీయ ఆర్థిక వ్యవస్థకు ప్రాతిపదిక అయిన వ్యవసాయ రంగంలో చిన్న తరహా సరకుల ఉత్పత్తికి ఆర్థిక ప్రోత్సాహాన్నివ్వడమనేది. అభివృద్ధి చెందుతూన్న దేశాలకు చాలా ముఖ్యం. ప్రభుత్వం నీటి పారుదల సౌకర్యాలను కలిగించడం, అందుకు కావలసిన నిర్మాణాలను చేయడం, భూమియొక్క సారాన్ని పెంపొందించే పథకాలు చేయడం, బంజరు భూములను సాగులోకి తీసుకురావడం. వ్యవసాయక యంత్రాలను అద్దెకిచ్చే కేంద్రాలను నెలకొల్పడం సమాజాభివృద్ధి ప్రాజెక్టులను నిర్మించడం రైతులకు రుణాలు, మంచి విత్తనాలు, ఎరువులు, కీటక నిర్మూలక ఔషధాలు సప్లయిచేయడం మొదలైన ఆర్థిక ప్రోత్సాహక పద్ధతులను అభివృద్ధి చెందుతున్న దేశాలలో చాలా దేశాలు అవలంబిస్తున్నాయి. ఈ సహాయాలు ఎంతవరకు అందజేయబడతాయి. ఏ విధంగా అందజేయబడతాయి. వాటి సాంఘిక ప్రభావం ఎంతవుంటుంది అనే విషయాలు పెరువేరు దేశాలలో వేరువేరుగా వుంటాయి. అయినప్పటికీ, అలాంటి చర్యలు మాత్రం తప్పక అవసరం. ఎందుచేతనంటే, అవి వ్యవసాయరంగపు సాంకేతిక పునాది అభివృద్ధిని త్వరిత పరుస్తాయి. వ్యవసాయ శ్రామికుల ఉత్పాదనశక్తిని ఎక్కువ చేస్తాయి. గ్రామాలలో దోపిడి దారులను బలహీన పరుస్తాయి.

రైతుల ఇళ్ళలో ఉత్పత్తిఅయ్యే సరకుల స్థానాలను కట్టుబడ్డంచేయడంద్వారా వ్యవసాయ ఉత్పత్తికి ఆర్థిక ప్రోత్సాహాన్నివ్వడానికి బోలెడన్ని అవకాశాలున్నాయి. గ్రామాలలో వస్తువుల వ్యాపారము, వడ్డీ వ్యాపారము, రెమీ పూడల్ టూ పేమెంట్ పద్ధతి ప్రబలంగావుంటే ఈ అవకాశాలను వినియోగించుకోవాలన్నమాట నిజమే. అయినప్పటికీ, వర్తకుల, వడ్డీ వ్యాపారుల భూస్వాముల దోపిడి చాలావరకు బలహీనపరుపబడిన బర్మాలాంటి దేశాలలో ధరలవిషయంలో అనుసరింపబడే పైసులుబాటైన విధానం, వ్యవసాయాభివృద్ధిలోను, దానిసత్ఫలం అవశేషాలను నిర్మూలించడంలోనూ నిర్ణయాత్మకమైన పాత్రను నిర్వహిస్తుంది

చిన్న తరహా పారిశ్రామికఉత్పత్తి

అభివృద్ధిచెందుతూన్న దేశాలలో ఎక్కువమంది ప్రజలు పనిచేసే, చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తికి ఆర్థిక ప్రోత్సాహాన్ని వ్యవస్థీకరణే సమస్య కూడా తక్కువ తీవ్రమైనదేమీలేదు. ఈ సమస్యా పరిష్కారానికి అత్యంత ఫలప్రదమైన మార్గం ప్రభుత్వ వ్యాపారులూ శ్రామికులు తమ ఉత్పాదనశక్తిని ఎక్కువ చేస్తాయి. గ్రామాలలో దోపిడి దారులను బలహీన పరుస్తాయి.

చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తికి ఆర్థిక ప్రోత్సాహాన్ని వ్యవస్థీకరణే సమస్య కూడా తక్కువ తీవ్రమైనదేమీలేదు. ఈ సమస్యా పరిష్కారానికి అత్యంత ఫలప్రదమైన మార్గం ప్రభుత్వ వ్యాపారులూ శ్రామికులు తమ ఉత్పాదనశక్తిని ఎక్కువ చేస్తాయి. గ్రామాలలో దోపిడి దారులను బలహీన పరుస్తాయి.

రైతుల ఇళ్ళలో ఉత్పత్తిఅయ్యే సరకుల స్థానాలను కట్టుబడ్డంచేయడంద్వారా వ్యవసాయ ఉత్పత్తికి ఆర్థిక ప్రోత్సాహాన్నివ్వడానికి బోలెడన్ని అవకాశాలున్నాయి. గ్రామాలలో వస్తువుల వ్యాపారము, వడ్డీ వ్యాపారము, రెమీ పూడల్ టూ పేమెంట్ పద్ధతి ప్రబలంగావుంటే ఈ అవకాశాలను వినియోగించుకోవాలన్నమాట నిజమే. అయినప్పటికీ, వర్తకుల, వడ్డీ వ్యాపారుల భూస్వాముల దోపిడి చాలావరకు బలహీనపరుపబడిన బర్మాలాంటి దేశాలలో ధరలవిషయంలో అనుసరింపబడే పైసులుబాటైన విధానం, వ్యవసాయాభివృద్ధిలోను, దానిసత్ఫలం అవశేషాలను నిర్మూలించడంలోనూ నిర్ణయాత్మకమైన పాత్రను నిర్వహిస్తుంది

చిన్న తరహా పారిశ్రామికఉత్పత్తి

అభివృద్ధిచెందుతూన్న దేశాలలో ఎక్కువమంది ప్రజలు పనిచేసే, చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తికి ఆర్థిక ప్రోత్సాహాన్ని వ్యవస్థీకరణే సమస్య కూడా తక్కువ తీవ్రమైనదేమీలేదు. ఈ సమస్యా పరిష్కారానికి అత్యంత ఫలప్రదమైన మార్గం ప్రభుత్వ వ్యాపారులూ శ్రామికులు తమ ఉత్పాదనశక్తిని ఎక్కువ చేస్తాయి. గ్రామాలలో దోపిడి దారులను బలహీన పరుస్తాయి.

రైతుల ఇళ్ళలో ఉత్పత్తిఅయ్యే సరకుల స్థానాలను కట్టుబడ్డంచేయడంద్వారా వ్యవసాయ ఉత్పత్తికి ఆర్థిక ప్రోత్సాహాన్నివ్వడానికి బోలెడన్ని అవకాశాలున్నాయి. గ్రామాలలో వస్తువుల వ్యాపారము, వడ్డీ వ్యాపారము, రెమీ పూడల్ టూ పేమెంట్ పద్ధతి ప్రబలంగావుంటే ఈ అవకాశాలను వినియోగించుకోవాలన్నమాట నిజమే. అయినప్పటికీ, వర్తకుల, వడ్డీ వ్యాపారుల భూస్వాముల దోపిడి చాలావరకు బలహీనపరుపబడిన బర్మాలాంటి దేశాలలో ధరలవిషయంలో అనుసరింపబడే పైసులుబాటైన విధానం, వ్యవసాయాభివృద్ధిలోను, దానిసత్ఫలం అవశేషాలను నిర్మూలించడంలోనూ నిర్ణయాత్మకమైన పాత్రను నిర్వహిస్తుంది

షెడ్యూల్డు కులాల ఆర్థిక అభివృద్ధి సంఘ సభ్యులుగా శ్రీ సిద్ధయ్య

న్యూఢిల్లీ, డిసెంబర్ 29

షెడ్యూల్డు కులాలవారి ఆర్థికాభివృద్ధి, విద్యావ్యాప్తి అస్పృశ్యతా నివారణ సంఘ సభ్యులుగా పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. ఎమ్ సిద్ధయ్యనియమితులయ్యారు.

గత సంవత్సరం మే నెలలో హరిజన సంక్షేమ కేంద్ర సలహా మండలి చేసిన సిఫార్సుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఈ సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ సంఘానికి పార్లమెంటు సభ్యులు శ్రీ ఎల్. ఎలయ పెరుమాళ్ అధ్యక్షులు ఇతర సభ్యుల పేర్లు ఇవి: పార్లమెంటు సభ్యులు సర్వ శ్రీ పి. దాస్, ఆర్. అళ్వతన్, బి. కె. గయక్వార్ ఢిల్లీలో హరిజన సేవక్ సంఘ కార్యదర్శి జీవనస్‌లాల్ జయరామ్‌దాస్, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన శ్రీ నారాయణ్ దిన్, కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ న్యాయ వ్యవహారాల ఉప సలహాదారు శ్రీ వి. వి. వాశే.

25వేల రూపాయల పచ్చల అపహరణ

చోరీ సొత్తుతోసహా ముగ్గురి అరెస్టు

బొంబాయి, డిసెంబర్ 29 (పిటిఐ)

నిన్న ఒక బస్సులో ప్రయాణం చేస్తున్న వర్తకునివద్ద గల్లంతు అయిన 25 వేల రూపాయలు విలువ చేయు పచ్చల పాకెట్‌ను బొంబాయిపోలీసులు నేడు కనుగొన్నట్టు తెలుస్తున్నది. దొంగతనం జరిగిన వీడుగంటల వ్యవధిలో చోరీసొత్తు తిరిగి లభించింది.

బొంబాయి సి.ఐ.డి. ఇనస్పెక్టర్ శ్రీ పి.ఎల్. మొకాషి నాయకత్వాన పోలీసు సిబ్బంది విలువైన పచ్చలను వశపరచుకొని ముగ్గురిని అరెస్టుచేశారు. ఈ ముగ్గురు ఇటీవల కలకత్తా నుండి ఇక్కడికి వచ్చిన తెలుగొంగల జట్టుకు చెందినట్టు తెలుస్తున్నది.

ఏడెన్‌లో బ్రిటిష్‌గస్తీ శకటాలపై బాంబులు

ఏడెన్, డిసెంబరు 29 (రాయిటర్)

ఏడెన్‌లో బ్రిటిష్ పోలీసుగస్తీ శకటాలపై ఎవరో చేతి బాంబులు విసిరిన సంఘటనల ఫలితంగా ఇద్దరు అరబ్బులు మరణించారు. 11 మంది గాయపడ్డారు.

భారతీయులపై పాక్ సైనికుల దౌర్జన్యాలు

పాకిస్తాన్ నుండి ఫాజిల్కాకు తిరిగి వచ్చిన పలువురు బాధితుల వివరణ

ఫిరోజ్‌పూర్, డిసెంబర్ 29 (పి.టి.ఐ)

పాకిస్తానీయుల ఆధీనంలో ఉన్నప్పుడు తమను నానా చిత్రహింసలకు గురిచేసి, భారత రహస్యాలను తెలుపమని బలవంతం చేసారని. ఇండియాలోనిఫాజిల్కాకు తిరిగివచ్చిన 118 మంది భారతీయులలో కొందరు నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

సెప్టెంబర్ 6వ తేదీన వారిని హఠాత్తుగా పాకిస్తానీ సైనికులు చుట్టుముట్టారు. వారి డబ్బును, నగలను దోచుకొన్నారు. జంగార్ గ్రామంలో ఉన్న 71 మందిని అక్కడే నిర్బంధించారు. పక్కాఖస్తి గ్రామంలో, వారిని పోలీసుస్టేషన్‌కు తీసికొనిపోయి చిత్రహింస చేసారు.

పంజాబ్ హోంగార్డు దళానికి చెందిన నుర్జాలాన్‌ను, మరో మూగఅతనిని, పోలీసులు తీవ్రంగా హింసించారు, పోలీసు స్టేషన్ నుండి పక్కాఖస్తీ గ్రామస్తులను హరప్పా గ్రామానికి తీసుకుపోయారు. అక్కడికి జంగార్ గ్రామస్తులలో 42 మందిని తీసుకొనివచ్చి అందరినీ, అక్కడి గురుద్వారాలోని ఒకచిన్న గదిలో బంధించారు. వెల రోజులపాటు, వారినందరినీ అక్కడ నిర్బంధించారు. వాళ్లను ఒకచోట నుండి మరొక చోటికి తరలించినప్పుడల్లా, కళ్లకు గంతలుకట్టి, పాకిస్తాన్ సైనికులు తీసికొని పోయేవారు.

హానోయ్ వైఖరి మార్చుకోవాలని బండే ప్రకటన

వాషింగ్టన్, డిసెంబర్ 29 (రాయిటర్)

వియత్నామ్‌లో శాంతి చర్చలకు అంగీకరించేముందుగా హానోయ్ తన వైఖరిని మార్చుకోవాలని ప్రెసిడెంటు జాన్సన్ ప్రత్యేక సలహాదారు జార్జి బండే అన్నారు.

సుదీర్ఘమైనచర్చలు, దౌత్య రంగంలో గట్టి కృషి ద్వారానే వియత్నామ్‌లో శాంతిసాధనకై చర్చలు సార్థకం కాగలవని ఆయన అన్నారు.

మార్చి నెలలో ఫోర్డుఫౌండేషన్ సంస్థ అధ్యక్ష పదవిని స్వీకరించడానికి బండే తన పదవికి త్వరలో రాజీనామా చేయబోతున్నారు. ఆయన ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

ధామ్సన్ సంస్థలోఇద్దరు భారతీయ పత్రికా రచయితలకు శిక్షణ

కార్లిఫ్-వేల్స్, డిసెంబరు 29

కార్లిఫ్‌లోని థామస్ ధర్మ సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ తరగతిలో ఇద్దరు భారతీయ పత్రికా రచయితలు శిక్షణ పొందుతున్నారు. మొత్తం 12 మంది విదేశీ పత్రికా రచయితలూ రేడియో టెలివిజన్ ఉద్యోగులూ ఈ శిక్షణపొందుతున్నారు. భారతీయులపేర్లుబొంబాయ్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సబ్‌ఎడిటర్ శ్రీ బి.ఎస్.రావు, న్యూఢిల్లీ సబ్ భారత సబ్ ఎడిటరు శ్రీ ఎస్.పి. సోని.

పత్రికా రచన ఆధునిక పద్ధతులను తెలుసుకొనడంతో పాటు విదేశాలలోని పత్రికా రచయితలను కలుసుకుని ఒకరి, అభిప్రాయాలు మరొకరు తెలుసుకొనడానికి ఈ శిక్షణ ఉపయోగపడినదని, శ్రీ రావు చెప్పారు. శిక్షణతరువాత ఈ భారతీయ పత్రికా రచయితలిద్దరూ థామస్ పెత్రీ వ్యవహారాల కార్యాలయం అతిథులుగా మిడ్లెండ్స్, ఉత్తర ఇంగ్లండ్‌లలో పర్యటిస్తారు.

జైపూర్ కాంగ్రెస్ సభల ఏర్పాటుతీరు పట్ల మిశ్రా విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 (యుఎన్ఐ)

పార్టీకి సంబంధించిన సమస్యలు, దేశ ఆర్థికపరిస్థితి, నాలుగవ ప్రణాళిక మొదలైన ప్రధాన అంశాలపై ఫలప్రదంగా చర్చలు జరిగే అవకాశం జైపూర్ కాంగ్రెస్ మహాసభలో లభించాలని కాంగ్రెస్ సోషలిస్ట్ ఫోరమ్ కన్వీనర్ శ్రీ ఎస్. ఎన్. మిశ్రా అన్నారు.

దుర్గాపూర్ మహాసభ అనుభవాలు ఒకవేళ ఉన్నప్పటికీ, అధిక సంఖ్యాకులు హాజరయేందుకు వీలుగా జైపూర్ బహిరంగ సమావేశాన్ని కూడా ఏర్పాటుచేస్తున్నట్టు వర్కింగ్ కమిటీ పర్యటనవల్ల తెలుస్తున్నదని ఆయన అన్నారు.

పార్టీ ఎన్నికలు వాయిదాపడినందువల్ల ఈ సంస్థకు సంబంధించిన విషయాలపై వెంటనే చర్చజరపడం అవసరమని ఆయన అన్నారు.

అఖిల భారత వైద్య మహా సభ

బరోడా, డిసెంబర్ 29 (పి. టి. ఐ)

గుజరాత్ గవర్నర్ శ్రీ నిత్యానందకనుంగో నిన్న ఇక్కడ 41వ అఖిల భారత వైద్య మహా సభను ప్రారంభించారు. నేడు రేపు కూడా సాగనున్న ఈ సమావేశాలకు వెయ్యిమంది డాక్టర్లు హాజరవుతున్నారు.

పంచముఖి, షణ్ముఖి తాళ ప్రదర్శన

మద్రాసు డిసెంబర్ 29

మట్కాల భరతాచార్య శ్రీ ముట్నూరి సూర్యనారాయణ శాస్త్రిగారు గత 26వ తేదీన మద్రాసుసంగీత అకాడమీ వారి 39వ వార్షిక సభలో పంచముఖ, షణ్ముఖతాళ ప్రదర్శన చేసారు. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారు ఈప్రదర్శనను ఏర్పాటు చేసారు.

వివిధ దేశాలలో కరువు బాధితులకు ఆక్స్‌ఫర్డ్ సంస్థ ఆర్థిక సహాయం

లండన్, డిసెంబర్ 29

గ్రీస్‌లోని పిల్లలకు సహాయపడే నిమిత్తం విరాళాలు వసూలు చేయడానికి 28 సంవత్సరాల కిందట ఆక్స్‌ఫర్డ్‌లో కొంతమంది కొరుకు ఏర్పాటు చేసిన ఆక్స్‌ఫర్డ్ జామ బాధితులసహాయ సంఘం ("ఆక్స్‌ఫామ్") చాలా అభివృద్ధిసాధించింది. 1963-64లో 2కోట్ల46 లక్షలరూపాయలు90వసూలుచేసి దేశాలలోని 680 ప్రాజెక్టులకు 6.2 కోట్లు కేటాయించినది. ఇందులో 27 లక్షల రూపాయలు ఇండియాకు ఇచ్చినది.

మామూలు సంస్థలకు భిన్నమైనది "ఆక్స్‌ఫామ్". ఇదికేవలమమని కొందరనవచ్చు. స్వయం పోషక పద్ధతిలో సహాయ కార్యక్రమాలనమలు జరిపే సంఘమని మరి కొందరు అభివర్ణించవచ్చు ఈ సంఘాన్ని.

ఈ పద్ధతిలో పనిచేసే ఇతర ధర్మసంఘాలకూ దీనికీ పెద్ద తేడాలలో ఒకటి-ఒక చెప్ప విరాళాలను సేకరించి మరో చెప్ప పంచి పెట్టడం. సహాయ కార్యక్రమాలనమలు జరిపేందుకు సొంత కార్యకర్తలను ఏర్పాటు చేసే బదులు అప్పటికే ఆయా రంగాలలో పని చేస్తున్న సంస్థలకు సహాయపడడం "ఆక్స్‌ఫామ్" విధానం మరితేడా. అత్యవసర పరిస్థితులలో సహాయమందజేయడం-అభ్యున్నతి పనులను సహాయపడడం.

ప్రకృతి విపత్తులంటివి జరిగినప్పుడు సత్వర సహాయ అవసరం మవుతుంది. తుఫాన్లూ, వరదలూ, భూకంపాలవంటివి సంభవించినప్పుడు సత్వర సహాయ మందజేస్తుంది ఈసంఘం, డేరాలూ, దుప్పట్లూ ఆహార పదార్థాలూ, మందులవంటివి అవసరమవుతవి. కాంగోలో కరువు వచ్చినప్పుడు సత్వరమే ఆహార పదార్థాలను కొని, పంపిణీచేసే నిమిత్తం 40 లక్షల రూపాయలు పంపినది. 1962 సెప్టెంబరులో ఇరాన్‌లో భూకంపం సంభవించినప్పుడు తక్షణ సహాయకార్యక్రమాలకు రు 2,67,000లు పంపినది"ఆక్స్‌ఫామ్" గ్రీస్‌లో ఇటీవల భూకంపం సంభవించినప్పుడు సహాయంలో మొదటి వాయిదాగా రు 58,000లు పంపినది.

ఆయాదేశాలు అభ్యున్నతి ప్రణాళికలో చేర్చడానికి తగిన స్తోమత లేని ప్రాజెక్టులకు డబ్బు అందజేస్తుంది. "ఆక్స్‌ఫామ్" సాంఘిక, ఆర్థికాభివృద్ధికి శాశ్వతంగా దోహదపడే ప్రాజెక్టులకు సహాయ పడుతుంది.

సత్వర మే సహాయం అందజేయడానికి వినియోగించే నిధుల నుండి అభ్యున్నతి పథకాలకు ప్రాముఖ్యమివ్వడం అవసరమని ఈ సంఘం శాలూకు 1964 వ సంవత్సరపు నివేదిక వివరిస్తున్నది."పాలు, విటమిన్ బిళ్లలను పంపిపెట్టేబదులు విత్తనాలనూ, రసాయనిక ఎరువులనూ పంపిపెట్టడం మేలని ఉన్నది నివేదికలో వర్తమానదేశాలు తమకు తాము సహాయ పడగలిగేట్టు చేయడం లక్ష్యం.

సమీపకాలంలో భవిష్యత్తులో ఇతోధిక ఆహారం సప్లయ్ చేయడానికి దోహదపడే వ్యవసాయాభివృద్ధి, శిక్షణ పథకాలకు రు. 77,67,000లు వెచ్చించారు. ఆధునిక వ్యవసాయ విధానాలలో కర్షకులకు శిక్షణ, ఇరిగేషన్ సౌకర్యాలూ, పౌష్టికాహార ధాన్యాలు పండించేందుకు ఉపయోగపడే పరిశోధనలున్నవి ఈ పథకాలలో.

ఇండియాలో చాలా ప్రాజెక్టులకు "ఆక్స్‌ఫామ్" సహాయపడినది. ఇండియన్ రెడ్‌క్రాస్ పాలపొడి. విటమిన్ బిళ్లలను పంపిణీ చేయడానికి రు. 4,67,000లు కర్చయినది. వెల్లూరు క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ అనుబంధ రోజూ 1,000 మంది రోగులకు ఉపయోగ పడగల పౌష్టికాహార కేంద్రం నిర్మాణంలోనూ, దానికి కావలసిన పరికరాలను సంతరించడంలోకూడా "ఆక్స్‌ఫామ్" సహాయపడినది.

గుజరాత్, ఆనంద్‌లోని కైరా జిల్లా సహకార పాల ఉత్పత్తిదార్ల సంఘానికి అఖరివాయిదా విరాళంగారు 3,60,000 లుఇచ్చినది. దీనితో కలిసి ఈప్రాజెక్టుకు ఆక్స్‌ఫామ్ ఇచ్చిన విరాళం రు 14,40000లు అయినది మధ్యప్రదేశ్‌లో వ్యవసాయ పాఠశాల శిక్షణ కేంద్రానికి రు 2,27,000లు ఇచ్చినది.

ఈ సంఘానికి సహాయ పడ్డామని వాగ్దానం చేసిన 87,000ల మంది నుంచి వస్తుంది. ఆదాయంలో ఎక్కువ భాగం నెలనెలా వారినుంచి విరాళాలను స్వచ్ఛంద సేవకులు వసూలు చేస్తారు. ఇంకోరకం చందాదారులు4,00,000ల మంది ఉన్నారు. పాఠశాలల్లోని బాలబాలికలు "ఆక్స్‌ఫామ్" సహాయానికి పాలుకు రు 18,47,000ల వసూలు చేస్తారు, పాటకచేరీలూ తేనీటివిందులు వంటి ఇతర కార్యక్రమాల ద్వారా కూడా విరాళాలు వసూలు చేస్తారు.

ఇదేలక్ష్యంతోబ్రిటన్‌లోపనిచేస్తున్న చాలా సంఘాలలో ఒకటి"ఆక్స్‌ఫామ్" అయినా రాజకీయాలూ మతం వంటి వాటిని అధిగమించి పనిచేసే సంఘంగా నిమతికెక్కినది "ఆక్స్‌ఫామ్".

ఇత్తడి పరిశ్రమకు లోపాల సరఫరా

ప్రభుత్వ విధానం పునః పరిశీలనకై తెలంగాణా ప్రాంత సహకారసంఘం విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 29

ఇత్తడి పరిశ్రమకు వలసిన ఇనుము వర్గానికి సంబంధించిన లోపాలను కేటాయించే విషయంలో అవలంబించిన విధానాన్ని పునః పరిశీలించాలని ప్రభుత్వాన్ని కొరుతూ తెలంగాణా ఇత్తడి రాగి వస్తువుల పారిశ్రామిక సహకార సంస్థల సమావేశం ఈ నెల 28న ఒక తీర్మానం చేసింది. ఇత్తడి రాగి వస్తువుల ఉత్పత్తి పరిశ్రమ వస్తు ఉత్పత్తి విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమస్యలను ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడినట్టు శ్రీ రావు తెలిపారు. ప్రభుత్వం వారికి సహాయం చేయకపోతే వారి ఆర్థిక పరిస్థితి మరింత విషమించగలదన్నారు.

అవ్యక్త సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. అనంతాచారి కూడ ప్రసంగించారు.

విజయవాడలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్ 29

ఇటీవల ఇక్కడ ఆంధ్రస్టేట్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారు నిర్వహించిన పోటీలలో హెవీ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌గా శ్రీ వి. ఎస్. ఆర్. కయానా, మిడిల్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌గా శ్రీ డి. రామారావు (కాకినాడ) లైట్ హెవీ వెయిట్ చాంపియన్‌గా శ్రీ ఆర్. మార్కండేయ (ప్రథమములుగా ఎన్నికయ్యారు. ఆర్గనైజర్ శ్రీ చెన్నుపాటి శేషగిరి రావు పోటీలలో పా

వాణిజ్యభూమి

నూనెగింజల మార్కెట్

బొంబాయి, డిసెంబర్ 29

నేడు బొంబాయి నూనెగింజల మార్కెట్ ధరలు కొంచెం పెరుగుదల చూపాయి. మొత్తం మీద అముదాలలో 4 వేల బ్యాండీల వ్యాపారంజరిగి ధోరణి నిధానంగా ఉంది.

అముదాలు (ఏప్రిల్) ప్రారంభ ధర 108-25, గరిష్టధర 108-87. కనీసధర 108-00. ముగింపుధర 108-62.

వేరుసెనగ రెడి 76-00.

వేరుసెనగ మాసెరెడి 82-90.

అవిసెలు (ఏప్రిల్) 119-00.

హైదరాబాదు, డిసెంబరు 29

రెడీ ధరలు - అముదాలు 111-00; ఆముదం 24-00 వేరుసెనగ 126-00, వెరు సెనగ నూనె 82-00; వేరుసెనగ కేకు 35-25.

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా, డిసెంబరు 29

ఒక సభ్యుని మృతి కారణంగా నేడు కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి మూసిఉంటుంది.

యూనిట్ రేటు

బొంబాయి, డిసెంబర్ 29

రేపటి రోజున (80వ తేదీ) యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు. అమ్మకపుధర 10-15; తిరిగి కొనుగోలు ధర 10-00;

ప్రతి మార్కెట్

బొంబాయి, డిసెంబర్ 29

నేడు బొంబాయి ప్రత్తి వాయిదా మార్కెట్‌లో వ్యాపారం మందకొడిగా సాగింది. నిదానంగా ప్రారంభమైన ధరలు క్రమేణా తగ్గుదల చూపాయి. మొత్తం మీద 9 వేల బ్యాండీల వ్యాపారం జరిగింది.

ఐ.సి.సి. విదర్భ ఎమ్.వి. నిర్ వార్ (మార్చి) ప్రారంభ ధర 889-25 కనీస ధర 896-00 ముగింపుధర 887-25.

నగరమార్కెట్

కె.జయప్రకాశ్ రామిఅండ్ కంపెనీ

ఫోన్: 41255

100కిలో గ్రాముల తూకం

బుధవారం 29-12-1965

పసుపు	100-00	138-00
కందులు	75-00	97-00
ఎర్రకందులు చిన్న	09-00	92-00
పెసలు	90-00	92-00
మినుములు	76-00	80-00
శనగలు	135-00	137-00
ఉలవలు	62-00	66-00
వెల్లుల్లి	40-00	56-00
మిర్చి	180-00	320-00
చింతపండు	185-00	275-00
ఉల్లిగడ్డ	19-00	30-00
గోధుమలు	150-00	160-00
ఎర్రగోధుమలు		
మక్క గోధుమలు		
కుసుమలు	103-00	106-00
నువ్వులు	170-00	205-00
యిలాతిపలకుచి	128-00	130-00
పెబిస్తా	170-00	174-00
అముదాలు	101-00	115-00
ప్రత్తిగింజలు	68-00	70-00
పెద్దకందిపప్పు	107-00	109-00
చిన్నకందిపప్పు	98-00	101-00
మినప పప్పు	95-00	103-00
పెసరపప్పు	115-00	119-00
పరిపెసరపప్పు	110-00	112-00
ధనియాలు	190-00	215-00
చింతపిక్కలు	110-00	115-00
నూనె (10కిలోలు)		82-00

బొంబాయి మార్కెట్

బుధవారం, 29-12-1965

వేరుసెనగ పెద్దవి	823-00
లవంగాలు	405-00
పుదీన	92-00
పాదరసం	9300
కర్పూరం	27-00
మిరియాలు	204-00
కొబ్బరి నూనె	52-00

నూనెగింజలు రెడీ

వేరుసెనగ పెద్దవి	76-00
నిజాం	77-00
కోరమాండల్ రెడీ	79-00
అవిసె చిన్నవి	82-00
అవిసెనూనె రెడీ	98-25
ఆముదాలు (బొంబాయి)	50-25
ఆముదాలు పెద్దవి	49-25
వేరుసెనగ నూనె	82-90
అవిసె పెద్దవి రెడీ	96-25
ఆముదం (మొదటి)	24-50
ఆముదం (రెండవ)	21-50

జంట నగరాలలో జనాభా లెక్కింపు శుక్రవారంనాడు పూర్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 29

జంటనగరాలలో రేపటినుంచి నిమిత్తం ఆదివారంనాడు ప్రారంభమైన జనాభా లెక్కింపు శుక్రవారంనాటికి పూర్తి అవుతుందని రేపటినుంచి శాఖ ప్రతినిధి వల్ల తెలుస్తూంది.

ప్రజల లెక్కింపు కార్యక్రమం ఇప్పటికే 80 శాతం పూర్తియైందని ప్రతినిధి శెప్పారు. హోటల్స్, హాస్టళ్లు, జైళ్లు సంస్థలలో లెక్కింపు, కార్డులపై వివరాలు జనవరి 20 తేదీనాటికి పూర్తి అవుతుంది.

ప్రకటన

తిరుగు వివరించిన ప్రచారం హైదరాబాద్ జిల్లా తొండుపల్లి గ్రామంలో వున్న తమకు సంబంధించిన స్థలాలకు సంబంధించి నంతవరకు-దిగువ తెలిపిన వ్యక్తులతో మా న్యాయవాది జాక్టర్ ఆనంద్ స్వరూప్ ఒక ఒప్పందం చేసుకున్నారు:

1) తోర్గు యల్లా రెడ్డి, తండ్రి మల్లారెడ్డి, తొండుపల్లి గ్రామంలో బాలారెడ్డి స్థలంప్రక్కన ఎస్. నెం. 156 గా గల స్థలం. 2) కైలాని మల్లయ్య, తండ్రి మల్లయ్య, హిమాయత్ నగర్ గ్రామంలో ఎస్. నెం. 196, 197గా గలిగి సుమారు 18 ఎకరాల 42 గుంటల వైశాల్యం స్థలం 3) పోట్టాలు కుమరయ్య మరియు పోట్టాలు అడవయ్య తండ్రి గార్లతో ఉమ్మడిగా హిమాయత్‌నగర్ గ్రామంలో ఎస్. నెం. 195గా గలిగి సుమారు 11 ఎకరాల 34 గుంటల వైశాల్యం స్థలం 4) నావల శాల్ రెడ్డి, తండ్రి వెంకటరెడ్డి, తొండుపల్లి గ్రామంలో ఎస్. ఎం. 177, 178గా గలిగి సుమారు 18 ఎకరాల వైశాల్యాస్థలం. 5) గుంటి బంగయ్య, తొండుపల్లి గ్రామంలో ఎస్. నెం. 156/ఎ గలిగిన సుమారు 8 ఎకరాలస్థలం.

కొంత భూభాగము కూడా చెల్లింపబడి గింది. ఎవరికయినా సదరు స్థలాలపై హక్కులు వివిధమైన రాయితీ వున్నట్లయితే, వాటిని తత్ప్రకటన వెలువడే రోజునుంచి 7 (ఏడు) రోజులలోగా దిగువ సంతకంచేసినవారికి తెలియజేయవలెను. గడువు తరువాత వ్యవహారం పూర్తి చేసుకోబడుతుంది. ఆ తర్వాత అమ్మకం వ్యవహారంపై వచ్చే ఆక్షేపణలుగానీ, స్థలంమీద హక్కులు వున్నట్లుగాని తెలియజేస్తే అవి పేమాత్రం చెల్లనేరవు.

ఎమ్. పాండురంగారావు,
నెం.4-1006 బర్కత్‌పుర, అడ్వొకేట్
హైదరాబాద్-27

(ఆర్-8558)

ప్రకటన

30. పౌర్. పి. కి మించకుండా ఎలక్ట్రికల్ లోడ్‌ను కలిగివుండే ఇంటి నీరింగ్, ఎలక్ట్రికల్, వుడ్ వర్కింగ్, గ్లాస్, ఎనామిల్, పాటరీ, సిరమిక్స్ కెమికల్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు తదితర చిల్లర పరిశ్రమలవంటి కొన్ని చిన్నతరహా పరిశ్రమలు. గృహపరిశ్రమలకు (తెలంగాణాలోనివి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి. ఓ. ఎమ్. ఎస్. నెం. 1584 తేదీ 21-1963 ప్రకారం విద్యుచ్ఛక్తి సబ్సిడీలను మంజూరు చేయటానికి ఉత్తర్వులు జారీచేసినది. జంటనగరాలలో విద్యుచ్ఛక్తి సబ్సిడీలకు దరఖాస్తులను అసిస్టెంట్ డైరెక్టర్ (ట్రేడ్ సర్టిఫికేట్) డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, హైదరాబాద్ చిరునామానుంచి పొందవచ్చును. విద్యుచ్ఛక్తి సబ్సిడీలకు దరఖాస్తులను ప్రతి క్వార్టర్‌కు రాయల చేయాలి. దరఖాస్తులను తీసుకోడానికి ఆఖరు తేదీ 65-66 సంవత్సరానికి 1966 జనవరి 15 నిర్ణయించబడినది.

ఫర్ అడిషనల్ డైరెక్టర్ (ఎస్. ఎస్. ఎ)

ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేన్ ఇటీవల పిఠాయిపాడులో పారిశ్రామిక క్షేత్రాన్ని సందర్శించినప్పటి ఫొటో

తాష్కెంట్‌లో ప్రధాని ఒత్తిడులకు లొంగితే ప్రజలు సహించబోరు

జనసంఘం అధ్యక్షుని హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు డిసెంబరు 29

తాష్కెంట్‌లో ప్రధాని శాస్త్రి పాక్ ప్రసిడెంట్ అయూబ్‌ఖాన్‌తో జరుపనున్న చర్చలు ఫలించాలనే కోరుకుంటున్నాను. అయితే జరిగే పరిష్కార మేదో దేశ ప్రయోజనాలకు భంగకరంగా మాత్రం ఉండకూడదని భారతీయ జనసంఘ అధ్యక్షుడు శ్రీ బచ్‌రాజ్ వ్యాస్ నేడిక్కడ అన్నారు.

అంతర్జాతీయమైనా మరేవిధమైనా ఎట్టి ఒత్తిడికీ కూడా లొంగుబాటును భారతప్రజలు సహించరని ఆయన హెచ్చరించారు.

శ్రీ వ్యాస్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రసంగించారు.

చర్చలు ఫలిస్తాయన్న ఆశలేదు. పాకిస్తాన్ యుద్ధోన్మాద వైఖరిలో ఎలాంటి మార్పూలేదు. జమ్మూ-కాశ్మీర్ చారిత్రికంగా, సాంస్కృతికంగా, భౌగోళికంగా భారతదేశంలో అంతర్భాగమన్న గ్రహింపు పాకిస్తాన్‌కు ఇంకా కలుగలేదు అని శ్రీ వ్యాస్ అన్నారు.

చర్చల ఏర్పాటుచేసిన రష్యా కూడా తట్టస్థంగా ఉంటూ ఎటూ మాట్లాడకుండా ఉంది. అంతేకాక భారాలాభాలంగా కొనసాగుతున్న భారత పాక్ ఘర్షణను అపించడానికి ఇటీవల చేసిన యత్నాలలో పాకిస్తాన్ వైపు మొగ్గు చూపుతున్నదని, కూడా ఆయన అన్నారు.

ప్రధాని తాష్కెంట్ వెళ్ళడానికి ముందు ప్రతిపక్ష నాయకులతో సంప్రదించదలచినందుకు ఆయన తనసంతృప్తి ప్రకటించారు. కాశ్మీర్ మనశాంతి ప్రయత్నంపై సార్వభౌమాధికారం విషయంలో అంతర్జాతీయ ఒత్తిడికి లొంగుబాటు అనే వలలో చిక్కి పోవడానికి చారి తియబాదని శ్రీ వ్యాస్ హెచ్చరించారు.

వచ్చే జనరల్ ఎన్నికలలో జనసంఘం ఇతర పార్టీలతోను జాతీయస్థాయిలో ఎన్నికల ఒప్పందాలు కుదుర్చుకోబోదు. అయితే ముస్లింలిగ్, కమ్యూనిస్టులతో తప్ప తక్కిన ఇతర జాతీయ ప్రజాస్వామిక పార్టీలతో అక్కడక్కడ ఎన్నికల సర్దుబాట్లు జరిగితే జరుగవచ్చు అని ఆయన అన్నారు.

దేశంలో వెలకొన్న క్లిష్టమైన ఆహార పరిస్థితిని గురించి ప్రస్తావిస్తూ ఉత్పాదక ప్రాంతాలకు, వినిమయ ప్రాంతాలకు మధ్య సరైన సమన్వయ సంబంధాలు ఉండాలని, కేవలం ప్రధాన నగరాలలో రేషనింగు అమలు పరచినంత మాత్రాన సమస్య పరిష్కారంకాదని జనసంఘ నాయకుడు అన్నారు.

వచ్చే ఎన్నికలలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో జనసంఘం ప్రచండమైన విజయం సాధించగలదని ఆయన ప్రకటించారు.

కాంగ్రెసును ఓడించడమే ఆశయం కాబట్టి కాంగ్రెస్‌తో పొత్తు సమస్యే లేదని శ్రీ వ్యాస్ అన్నారు.

క్రూడ్ ఆయిల్ ధర తగ్గించడానికి "ఎస్సో" కంపెనీ సంసిద్ధత

న్యూఢిల్లీ, డిసెంబరు 29 పిటిఐ

వచ్చే జనవరినుండి ఎస్సో కంపెనీ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 4సెంట్ల చొప్పున తగ్గించదలచినట్టు కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసింది.

ఈ కంపెనీ బొంబాయి చమురుశుద్ధి కర్మాగారానికి బ్యారెలుకు ఒకడాలరు 40 సెంట్ల చొప్పున క్రూడ్ ఆయిల్ మిశ్రమాన్ని దిగుమతి చేస్తున్నది.

ఎస్సో గతజూలైలోకూడా 7సెంట్లు తగ్గించింది. ఇది రెండవ తగ్గింపు. కొన్ని చమురులమీద 8 సెంట్లదాకా తగ్గించడానికి బర్మాషెల్ సంసిద్ధత తెలిపిందికాని ప్రభుత్వం ఈ ప్రతిపాదనను తోసిపుచ్చినట్టు తెలుస్తున్నది.

బర్మాషెల్‌కుకూడా బొంబాయిలో ఒక చమురుశుద్ధి కర్మాగారం ఉంది. వచ్చే మూడేళ్ళవరకు ధరను ఇంకా తగ్గించమని బర్మాషెల్ చమరు పెట్టింది.

ప్రపంచమంతటా ధరలు తగ్గుముఖం పట్టాయి కాబట్టి ముందుధర విషయంలో ఎట్టిచరతను ఆమోదించడానికి సిద్ధంగా లేదు.

భారత-పాక్ యుద్ధ ఖైదీలకు బహుమతుల మార్పిడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 (పి.టి.ఐ)

భారత-పాక్ సంఘర్షణలో ఖైదీలుగా పట్టుబడిన వారికి అందించడానికై వచ్చిన బహుమతి పార్సెళ్ళను, భారత-పాకిస్తాన్‌లలోని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు గత నెల27వ తేదీన పరిహార్చుపద్ద పరస్పరం మార్చుకున్నారు.

బహుమతి పార్సెళ్ళతోపాటు, పైని బాగిశాయుల భార్యల సందేశ సంఘం యుద్ధ ఖైదీల బంధువులు పంపినమరి కొన్ని పార్సెళ్ళను బహుమతులను రూపా పాకిస్తాన్‌లోని రెడ్‌క్రాస్ ప్రతినిధులకు అందచేయడం జరిగినది.

గోల్కొండ తెలుగు హైస్కూలు విద్యార్థులకు మంచినీటి సౌకర్యం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 29

గోల్కొండ ప్రాంతంలోని శాలుర తెలుగు హైస్కూలు పర్చాబ్రిన మంచినీళ్ళ టాంకునకు శ్రీ ఎ. ఖుర్షా లు శ్రీమతి రోజామిస్త్రి నేడు ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంలో స్కూలులోని తెలుగు పండితుడు శ్రీ ఆర్. రామానంద్ శాస్త్రి వచ్చారు. సంఘ సేవకుడు శ్రీ పెంటి రావు స్కూలు విద్యార్థులకు ఈ టాంకును నిర్మించారు. స్కూలు హెడ్మాస్టర్ శ్రీ ఎస్.సత్యనారాయణ రాజు శ్రీ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

జంటనగరాలలో రేషనింగు అమలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 29

జంటనగరాలలో రేపటినుంచి రేషనింగు అమలు పరచడానికి ఇటీవల ఆదేశాలు జారీచేసినట్టు పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్రీ ఎ. రామారావు తెలిపారు.

ఈ ఆదేశాలు ఇప్పటికే ఆయా ప్రాంతాలలో ఉన్న రేషన్ దుకాణాలకు అందచేయబడినట్టు ఆయన తెలిపారు.

ఈ ఆదేశాలు ఇప్పటికే ఆయా ప్రాంతాలలో ఉన్న రేషన్ దుకాణాలకు అందచేయబడినట్టు ఆయన తెలిపారు.

శ్రీశైలం ప్రాజెక్టు క్రింద మునిగిపోయే భూముల వారికి పునరావాసం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 29

శ్రీశైలం ప్రాజెక్టు బోర్డు నిన్న నాగార్జునసాగర్‌లో సమావేశమై ప్రాజెక్టు క్రింద మునిగి పోయే భూముల వారికి పునరావాసం కల్పించేవిధానాన్ని గురించి నిర్ణయాలు గైకొన్నది.

ఈ ప్రాజెక్టు క్రింద 94 వేల చదరపు ఎకరాల భూమి మునిగిపోగా 52 వేల మందితో కూడుకున్న 12 వేల కుటుంబాలు ఆశ్రయం కోల్పోగలవని తెలుస్తున్నారు.

ప్రాజెక్టుల అభివృద్ధి కమిషనర్ రెవెన్యూబోర్డు సదస్య సభ్యుడు అయిన సయ్యద్ అస్గర్ హుసేన్ పునరావాస కమిటీ అధ్యక్షుడుగా ఉంటారు. ఈ కమిటీలో స్థానికులకు సభ్యత్వం వుంటుంది.

ప్రాజెక్టువద్ద విమానాశ్రయంనిర్మించే ప్రతిపాదనను కమిటీ ప్రస్తుతానికి విరమించినది:

పాఠ్య పుస్తకాల పునర్ముద్రణకు ఇండో, సోవియట్ కమిటీ

న్యూఢిల్లీ, డిసెంబరు 29

(నోవోస్తి) ఇక్కడ నెలకొల్పబడిన రష్యన్ విద్యా ధ్యయన సంస్థలోనూ, పాలాయ్‌లోని భారత సాంకేతిక విద్యా సంస్థలోనూ 1967 నుండి ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా రష్యన్ భాషనూ, మెకానికల్ ఇంజనీరింగులోనూ తరగతులు ప్రారంభించబడతాయి. వీటికి కావలసిన పాఠ్యగ్రంథాలను సోవియట్ యూనియన్ సప్లయి చేస్తుంది.

పాఠ్య పుస్తకాల పునర్ముద్రణ విషయం చర్చించడానికి ఇటీవల ఢిల్లీలో సమావేశమైన ఇండో - సోవియట్ సంయుక్త కమిటీ చేసిన నిర్ణయాలలో పై విషయం ఒకటి. ఆ సమావేశానికి భారత విద్యా మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ప్రేమ్ కృపాల్ అధ్యక్షత వహించారు. సంయుక్త కమిటి అధ్యక్షులు కూడ ఆయనే. సోవియట్ దేశంలో ఉన్నత ప్రత్యేక సెకండరీ విద్యా మంత్రిత్వ శాఖలో మెథడికల్ శాఖ ప్రధానాధికారి ఆచార్య ఎస్. ఎ మమకోవ్, సోవియట్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు.

1966 ఫిబ్రవరి నెలలో ఇరువురు భారతీయ నిపుణులు, 6 వారాల పాటు సోవియట్ దేశంలో పర్యటించి, ఇంజనీరింగు శాస్త్రంలో అక్కడ నడుపబడుతున్న ఉత్తర ప్రత్యుత్తరాల తరగతులను పరిశీలించాలనికూడా అంగీకరించబడింది.

పాఠ్యపుస్తకాలను కాయగల శక్తి సామార్థ్యాలూ, శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానమూ భారతీయులకున్నప్పటికీ, వాటిని అచ్చువేసేవసతులు ఈ దేశంలో లేవని కమిటి సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ చిక్కును అధిగమించడం కోసం రష్యన్ నిపుణుల సహాయంతో రచయితలచే తయారుచేయబడిన పాఠ్యగ్రంథాలను సోవియట్ దేశంలో ముద్రించాలని నిర్ణయించబడింది. కానీ యీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం కోసం సోవియట్ సహాయంతో అలాంటి ముద్రణాలయాలను భారత దేశంలోనే నెలకొల్పాలని భారతీయ సభ్యులు అభిప్రాయపడుతున్నారు.

రైల్వేలరాబడి పెరుగుదల

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 (పిటిఐ)

భారతీయ రైల్వేలకు 1965-66 సంవత్సరం మొదటి ఎనిమిది నెలలలో 484-91 కోట్ల రూపాయలు మొత్తం రాబడి వచ్చింది. క్రిందటి సంవత్సరం ఇదేకాలంలో లభించిన రాబడి 427.02 కోట్ల రూపాయలు.

ప్రయాణీకుల, గూడ్సు రైళ్ళ రవాణాలో సాధారణంగా చెందిన అభివృద్ధివల్ల ఈ రాబడి లభించింది.

1965 సంవత్సరం నవంబరు నెల సగటు రాబడి 60.32 కోట్లు రూపాయలు క్రిందటి సంవత్సరం నవంబర్ నెలలో వచ్చిన సగటురాబడి 57.20 కోట్లు రూపాయలు.

పంచాయతీలకు ఎక్కువ అధికారాలు ఇచ్చే సమస్య

త్రివేంద్రమ్ సమావేశంలో చర్చ

త్రివేంద్రమ్, డిసెంబర్ 29 యుఎన్ఐ

ఉన్నతాధికారుల స్థాయిలో ఇక్కడ జరిగిన సమావేశంలో ఇతర విషయాలతోపాటు పంచాయతీలకు ఎక్కువ అధికారాలు ఇవ్వాలనే సమస్యపై చర్చ జరిపారు. పంచాయతీరాజ్, సమాజాభివృద్ధి సహకార శాఖ కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే, ఈ సమావేశానికి హాజరైనారు.

సమావేశానంతరం కేంద్ర మంత్రి, పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ గవర్నర్ శ్రీ జైన్ తాను ఇంకా చర్చలు జరపవలసినట్టు చెప్పుకొచ్చారు.

సమాజాభివృద్ధి పథకాలు కొనసాగుతున్న విధానాన్ని పటిష్టం చేసే విషయంలో, ఈ సమావేశంలో చర్చించినట్టు, సలహాదారు శ్రీ రామచారి చెప్పారు.

నెలాఖరులోగా బొగ్గు గని కార్మికులకు బోనస్ చెల్లింపులు

నాగపూర్, డిసెంబర్ 29 (పిటిఐ)

బోనస్ చట్టంలో పేర్కొన్న ప్రకారంగా దేశంలోని బొగ్గు గనులన్నీ ఈ నెలాఖరులోగా కార్మికులందరికీ బోనస్ చెల్లించవలసి ఉంటుందని కాంట్రాక్టరీలో ప్రసంగిస్తూ కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రామోదరం సంజీవయ్య నేడు ప్రకటించారు. బోనస్ చెల్లింపునకు గడువు పొడిగించాలన్న కాంట్రాక్టరీ యజమానుల సంఘం కోర్కెను ప్రభుత్వం తోసివేసినదని ఆయన చెప్పారు.

దుర్గా చిట్ ఫండ్స్ ప్రయివేటు లిమిటెడ్

సికింద్రాబాద్ H. O వారి విజ్ఞప్తి

అయ్యా!

ఈ చిట్ ఫండ్స్‌కు సంబంధించిన, హైదరాబాదులో మరియు సికింద్రాబాదులోని యాన్యువాలి సభ్యులు, ది 2-1-1966 ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు సికింద్రాబాద్, పాతబోయిగుడా (NO. 4-2-109) లోగల (H. O. లో జరుగులోయే జనరల్ బాడీ మీటింగ్‌కు తప్పనిసరిగా హాజరు కావలసినదిగా కోరడమైనది

గమనిక:- సభ్యులు ఇక్కడకువచ్చేటప్పుడు తమతో వారి పాసు పుస్తకములు, రసీదులు మరిచిపోకుండా తీసుకొని రావలెను.

ఇట్లు

దుర్గా చిట్ ఫండ్స్ ప్రయివేట్ లిమిటెడ్

హెడ్డాఫీసు నెం. 4-2-109
పాతబోయిగుడా
సికిందరాబాద్.

ఆర్-8569

సాధ్యపడని వ్యాధులచే రక్తహీనులైన స్త్రీ పురుషులకు శుభవార్త

ఈ దినమే తమ వద్దనున్న శరీరము తిరిగి తను పూర్వస్థితి శరీరమును పొందవలెనన్న విశ్వమానవుడికి 24సంల అనుభవము కల్గిన డా॥ రానా గారితో కలిసి సంతృప్తి జ్యోతి, కొత్త ఆరోగ్యం పొందండి. వ్యాధి ఏ కారణము వల్ల వచ్చినా సరే నవుంనక శ్వానికినా స్త్రీగత్యానికి ప్రత్యేక నూరుశాతము నమ్మకముతో చికిత్సపొందండి వీర్యస్కలనమునుఆపుశక్తి పొందండి నరముల బలహీనత (పైల్స్) ఒకవారములో నివారణ ఇంకా స్త్రీలకు బహిష్టు సంబంధమైన అనేక బాధలు జబ్బులు డా॥ రానా శ్రద్ధతో పరిశీలించగలరు. అత్యుత్తమమైన వైద్యబలాన్ని నివ్వగలరు. విదేశీతో కూడా చికిత్స జరుపబడును చికిత్స రహస్యముగా నుంచబడును.

వేళలు: ఉ॥ గం 8 నుండి 1-00 వరకు సా॥ 4నుండి 8వరకు

రానా క్లినిక్

వై.యం.సి.ఎ ఐస్టాండు ఎదుట
బాయగుడా హైదరాబాద్

తంతి తపాలాశాఖ

మెకానిక్కుల ఉద్యోగాలకు దరఖాస్తులు తీసుకోబడును. వేతనం రు. 110-4-150-ఇబి-5-180 ఇతర భత్యములు అదనం. 1966 జనవరి 1వ తేదీనాటికి అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాలకు లోపు 24 సంవత్సరాలకుపైన వుండరాదు. షెడ్యూల్డ్ కాస్ట్స్ ట్రైబ్స్ అభ్యర్థుల విషయంలో ఈ అధికవయః పరిమితి 5 సంవత్సరాల మేరకు సడలించబడును విద్యా యోగ్యతలు: (1) మెట్రిక్యులేషన్ గాని దానితో సమానమైన పరీక్షలో గాని ఉత్తీర్ణులై వుండాలి. (2) హెచ్.ఎస్.సి., ఎస్.ఎస్.ఎల్.సి. మెట్రిక్యులేషన్ గాని లేక వాటితో సమానమైన మరే ఇతర పరీక్షలోనైనా గాని ఉత్తీర్ణత పొందిన మీదటనే ప్రవేశం లభించే శిక్షణను ఏదైనా ఒక సాంకేతిక లేక పారిశ్రామిక శిక్షణ సంస్థలో పొంది, ఎల్క్ట్రీషియన్స్ రేడియో మెకానిక్స్, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ మొదలైనటువంటి వాటిలో నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్లనుగాని లేక దానితో సమానమైన సర్టిఫికెటునుగాని డిప్లొమానుగాని కలిగివుండాలి.

ఖాళీల సంఖ్య

	హైదరాబాద్ సికిందరాబాద్ జంటనగరాలు	ఆం.ప్ర. రాష్ట్రం (జంట నగరాలు వెలువల)
1. ఇతర కులాలు	26	40
2. షెడ్యూల్డ్ ట్రైబ్స్	6	6
3. షెడ్యూల్డ్ కాస్ట్స్	10	12
మొత్తం	42	58

1966 జనవరి ఆఖరు వారంలో జరిగే వివా-వోస్ ఇతర పరీక్షలలో వచ్చే ఫలితాల ఆధారంగా ఎన్నిక జరుగుతుంది. సరైన తేదీలు ముందు తెలియజేయబడును. ఫారముల వివరాలు దరఖాస్తులను, 50 పైసలు ఏ పోస్టాఫీసులో నైనా చెల్లించి సదరు రశీదును పంపుతూ డిస్ట్రిక్ట్ మేనేజర్, టెలిఫోన్స్, హైదరాబాద్-33 చిరునామానుంచి పొందవచ్చును. దరఖాస్తులను తీసుకోడానికి ఆఖరు తేదీ 15-1-1966 (DA-6 (478)\65.

సెంట్రల్ రైల్వే

దిగువ తెలిపిన పనికి సీలుకవరు నిర్దిష్టధారములపై సంతకము ప్రాపితపరిచి-1966వ జనవరి 11వ తేదీన మధ్యాహ్నం 1-00 గంటవరకు తీసుకుందురు.

పని పేరు.	అంచనా ఖర్చు	సెక్యూరిటి డిపాజిట్	వరాంచలు	మొత్తం	కాలపరిమితి
	రు.	రు.	రు.	రు.	
బెల్లంపల్లి: సి. అండ్ డబ్ల్యు. కొరకు కొన్ని పనులు చేపట్టుటకు (సిక్ లైన్స్ మీద కప్పు, టి.ఎల్.ఎం. కార్యాలయం, హాలియస్ట్, మర్రిగుడెం స్టేషన్లతోసహా 7టన్నుల గ్రాంట్రీ)	31,000	255	1020	1275	6 నెలలు

ఇతర వివరాలను రు. 2/- ఖరీదుచేసే టెండరు ఫారములను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్, సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ చిరునామా మంచి పొందవచ్చును.

రెండు వేలగ్రామాలలో మంచినీటి సరఫరా పథకాల అమలు

రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంపై మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య వెల్లడి

నెల్లూరు, డిసెంబర్ 29 (పి.టి.ఐ.)

రాష్ట్రంలో రెండువేల గ్రామాలలో మంచినీటి సరఫరా పథకాలను అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్టు పంచాయితీరాజ్ మంత్రి డాక్టర్ యమ్.ఎస్.లక్ష్మీనరసయ్య నిన్న ఇక్కడ వెల్లడించారు.

కోవూరు తాలూకాలో పెనుబల్లి గ్రామంలో మంచినీటి సరఫరా పథకానికి మంత్రి ప్రారంభోత్సవం చేసారు.

కేంద్ర ప్రభుత్వం గ్రామాల మంచినీటి సరఫరా పథకాలకుగాను 20 కోట్ల రూపాయలను కేటాయించినదని మంత్రి చెప్పారు.

పెనుబల్లి గ్రామ నీటి సరఫరా పథకానికి లక్ష రూపాయలు ఖర్చుకాగలదని అంచనా. ఈ పథకంవల్ల రెండు వేల మంది జనాభాకు ఉపయోగం జరుగుతుంది.

ఢిల్లీలో వచ్చేనెల 17, 18న ప్రధానితో నాగా చర్చలు

షిల్లాంగ్, డిసెంబర్ 29 పిటిఐ

నాగా సమస్యపై ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, అజ్ఞాత నాగా వాయిదాల ప్రతినిధి వర్గం మధ్య ఏర్పాటు చేయదలచిన చర్చలు, ఢిల్లీలో జనవరి 17, 18వ తేదీలలో జరుగుతాయని నేడు ఇక్కడ విశ్వసనీయంగా తెలిసింది.

32 సం॥ల అనుభవం.
అనేకవేల మందికి బాధుచేసినాము
వరిబేజము(బుడ్డ)బోదబుడ్డప్లాగులకు
ఆపరేషన్ లేకుండా బాగు చేయబడును.
వివరములకు:
కె అండ్ కె రిడక్షన్స్
ఆసుపత్రి: సుమా బస్ డిపో ఎదుట
గౌలిగుడా హైదాబాదు. ఫోను:

హెచ్.ఎమ్.టి. సంస్థ

(2వ పేజీ తరువాయి)

వ్యక్తికి లాభకరం కాదని యీ పంథ ప్రత్యేకంగా అందరూ అంగీకరించాలి.

గోదావరి బరాజ్ నిర్మాణం

భద్రాచలేశ్వరంవద్ద గోదావరి ఆనకట్టను బలం చేయటకు అక్కడ నదిపై బరాజ్ నిర్మాణాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపడం సంతోషించవలసిన విషయం. దీనికై అప్పటి అంచనాల ప్రకారం 15 కోట్లనుండి 17 కోట్ల రూపాయల వరకు ఖర్చు కావలసి ఉంటుంది. ఈ ఖర్చులో కొంత భాగం రైతులు అప్పుగా ఇచ్చుటకు సిద్ధమైనట్లు మిగతా పెట్టుబడి ప్రభుత్వం పెట్టగలదని ఇదివరలో ప్రభుత్వ వర్గాలనుండి వచ్చిన సూచన ఇప్పుడు కార్యరూపం దాల్చింది. గోదావరి డెల్టా ప్రాంతాలలో భూములు కలరైతులు ఎకరానికి యాభై రూపాయల చొప్పున పెట్టుబడి పెట్టి, తద్వారా ఐదుకోట్ల రూపాయలు సేకరించడానికి సిద్ధంగా ఉన్నామని తీర్మానించారు. ప్రభుత్వం మరొక పది కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు కూడా ప్రకటింపబడింది.

ఈ బరాజ్ నిర్మాణం పదహారంచలలో అనగా సుమారు పదేడు సంవత్సరాలలో పూర్తి చేయబడుతుందని ప్రస్తుతం అంచనా. దానికి మొత్తమయ్యే ఖర్చును గురించి నికర అంచనాలు వేయడం కనీసం ఎలా వీలులేదో అదే విధంగా దాని నిర్మాణం ఇంతకాలంలో పూర్తి అవుతుందని నిరర్థకంగా చెప్పడానికికూడా వీలులేదు. ఖర్చు ఇరవై కోట్ల రూపాయల వరకు పెరగవచ్చు. ముందు ముందు తీవ్రమైన పరిస్థితులలో దీనిని పూర్తిచేయటకు పదేండ్లకు ఎక్కువగా కాలం పట్టవచ్చు. లేక ఇంజనీర్లు సమర్థతనుబట్టి ప్రత్యేక మార్గం, వస్తుసామగ్రి దొరికితే పందత్వాన్ని బట్టి అంతకుముందే పని పూర్తికావచ్చు. వెంటనే పని మొదలు పెట్టుటకు ప్రయత్నాలు జరిగే సూచన కన్పించడం ముదావహం.

ఎత్తు భద్రాచలేశ్వరంవద్ద బరాజ్ నిర్మాణం కారణంగా రాజమండ్రివద్ద ఇదివరకే నిర్ణయించిన గోదావరిపైరోడ్డు బ్రిడ్జిని నిర్మాణం అవుచేయబడుతుందని పత్రికలలో వచ్చిన వార్తలు ఎంతకు నిజం అనే ప్రశ్నకు జవాబు రావలసి ఉంది. బరాజ్ పైన ప్రభుత్వలవనరులకు ఉపయోగించే విధంగా పదిహేడు ఆడుగుల వెడల్పుగల రోడ్డు నిర్మించబడవచ్చని, అందువల్ల రాజమండ్రివద్ద రైలు-రోడ్డు బ్రిడ్జి అవు చేయవలసి ఉంటుందని ప్రభుత్వ ఉద్దేశ్యమైతే దానిని వెంటనే ఆమోదించడానికి వీలుండదు.

రాజమండ్రివద్ద రైలు వంతెనలో భాగంగా రోడ్డుబ్రిడ్జి నిర్మించడంవల్ల వచ్చే ప్రయోజనాలు, ఆ ప్రాజెక్టు ప్రాముఖ్యత ఇదివరలో అనేకసార్లు నిర్ణయించడం, దానికి ప్రభుత్వంకూడ తమ పూర్తి ఆమోదాన్ని తెలపడం, తద్వారా దానిని గురించి ఒక నిర్ణయం చేయబడడం అందరకూ తెలిసిందే.

ఇప్పుడు యీ విషయంలో ప్రభుత్వ అభిప్రాయాలలో నిర్ణయంలో ఏకారణం చేతనైనా మార్పు వచ్చినట్లయితే దానికి కారణాలు, ఆ నిర్ణయంలోని మంచి చెడ్డలు ప్రజలకు స్పష్టంగా వివరంగా తెలియవలసి ఉంది. ఆ మార్పుకు ప్రజా మోదం సంపాదించడం చాలా అవసరం. త్వరలో యీ విషయమై ప్రభుత్వ ప్రకటన వెలువడుతుందని ఆశించవలసి ఉంది.

కేంద్ర సిటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు అభిప్రాయంలో యీ రెండు కార్యక్రమాల మధ్య ఎట్టి సంఘర్షణకు పోటీకి అవకాశంలేదని స్పష్టమవుతుంది. అదే రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయం అని అనుకోవచ్చునా?

(హాఫ్‌రైట్, ఇండియా న్యూస్ అండ్ పిక్చర్ ఎలయన్స్)

సాంకేతిక విజ్ఞానం వ్యాప్తికి విద్యాసంస్థల తోడ్పాటు అవసరం

రక్షణమంత్రి చవాన్ ఉద్బోధ

అలహాబాద్, డిసెంబర్ 29 (పి.టి.ఐ)

ప్రస్తుత దేశరక్షణ సర్వతోముఖ ప్రాధాన్యత వహిస్తూంది. "విద్యారంగం గురించి, మన జాతీయ కార్యక్రమాలన్నీ రక్షణ ప్రాధాన్యం కలిగివుండాలని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ చేయ ఇక్కడ వక్కాణించారు.

రక్షణ వృద్ధిని పటిష్టం చేయడానికి వైజ్ఞాన సాంకేతిక విజ్ఞానాభివృద్ధికి విద్యాసంస్థలు దోహదం కలిగించాలని ఆయన చెప్పారు.

ఆలహాబాద్ విశ్వవిద్యాలయ మహాసభ 40వ సదస్సుకు శ్రీ చవాన్ అధ్యక్షతవహించి, ఉపన్యసిస్తూ రక్షణ దృక్పథం దృష్ట్యా విద్యారంగం అత్యధిక ప్రాధాన్యం వహిస్తూందన్నారు నూరు సంవత్సరాల క్రితం జరిగిన యుద్ధానికంటె, వర్తమాన కాలంలో జరిగే యుద్ధం భిన్నమైంది. ఇటీవల సంప్రాప్తించిన భారత-పాకిస్తాన్ పోరాట సంఘటనలు యుద్ధ పరికరాలకైనా విదేశాలపై ఆధారపడకూడదనే సత్యాన్ని చెల్లడించినాయని ఆయన చెప్పారు.

సాంకేతికంగా సమర్థతను సాధించడానికి విద్యారంగమే పటిష్టమైన సాధనమని శ్రీ చవాన్ వక్కాణించారు.

నగరంలో నేడు

"కళా వని" ప్రథమవార్షికోత్సవ సాయంత్రం 6-30 గంటలకు రవీంద్ర భారతిలో జరుగుతుంది. మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అధ్యక్షతవహిస్తారు. మంత్రి అప్పారావు ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తారు.

* * *

సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో జరిగే పత్రికా రచయితల సమావేశంలో పాకిస్తాన్‌లోని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ విలేకరి శ్రీ నారాయణస్వామి ఇటీవలి భారత పాక్ దేశాల సంఘర్షణ సంఘటనలపై ప్రసంగిస్తారు.

సినిమా డైరీ

దిల్ పాడ్	- జబ్ జబ్ ఫూల్ ఖిలే
దీపక్	- అడబ్రతుకు
సాగర్	- పతీసక్కుబాయి
ప్యారడైజ్	- గుమ్‌నామ్
కమల్	- దేవదాసు
ప్యాలెస్	- దోదిల్
లిబర్టీ	- దిల్ తేరా దివానా
రాయల్	- హాకీకత్
జనంత్	- వక్త్
అజంతా	- వక్త్
నవరంగ్	- గుమ్ నామ్
జమరుద్	- ఆర్జూ
అలంకార్	- జయంమనదే
మినర్వా	- ఆర్జూ
అంబలి	- కథానాయకునికథ
లైట్ హౌస్	- దిస్ట్రిబ్ విత్ నాథి నేమ్
డ్రీమ్‌ల్యాండ్	- సన్ ఆఫ్ ఫ్లాలర్
ప్లాజా	- 633 స్క్వాడ్రన్
నటరాజ్	- హాకీకత్
ప్రభాత్	- రిస్తేనాతే
జియా	- సిందీ బాద్, ఆలి బాబా, అలాదీన్
ఎంబసి	-
రాజేశ్వరి	- శ్రీ సింహాచల క్షేత్రమహిమ
స్టేట్	-
శాతమహల్	- తీవ్రపర్ చార్
రీగల్	- అల్లాలు
అశోక్	- తూహీ మేరా
శ్రీసాయి	- లిందగి

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal I.M.E.S. Edition Gous Entry.

ఇటలీ విదేశాంగ మంత్రి రాజీనామా

రోమ్, డిసెంబర్ 29 (రాయిటర్)

ఇటలీ విదేశాంగ శాఖ మంత్రి ప్రొఫెసర్ అమింటోర్ ఫాన్‌ఫానీ, నిన్న ఇక్కడ తమ పదవికి రాజీనామా ఇచ్చారు.

ప్రతిష్టాత్మకంగా తన పదవిని నిర్వహిస్తున్న ఫాన్‌ఫానీ రాజీనామా చేయటానికి వీలులేదని. ఇటలీ ప్రధాన మంత్రి సీనర్ అల్డోమోరో, ఆయన రాజీనామాను ఉపసంహరించుకోవలసిందిగా నిన్న రాత్రి కోరారు.

కొన్ని రోజులుగా, ఇటలీలోని మితవాద పార్టీవారు, ఫాన్‌ఫానీ వియత్నాం విధానాలపట్ల తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఫాన్‌ఫానీ ఇంట్లో, ఆయన భార్య సమక్షంలో ఫాన్‌ఫానీ స్నేహితుడు ప్రొఫెసర్ గియోర్గియోలా ఫిరా అనే ఆయన ఒక పత్రికా ప్రతినిధితో జరిపిన గోష్ఠిని మొన్న "ఇల్ లోర్గిస్" అనే పత్రికలో ప్రకటించారు.

ఆ ఇంటర్వ్యూలో, ఫిరా చెప్పినట్లు, ప్రకటించిన విషయాలతో తనకేమీ సంబంధంలేదని ఫాన్‌ఫానీ అన్నారు.

ఇటలీ రాజకీయ ప్రపంచంలో ఫాన్‌ఫానీ ప్రధాన నాయకుడని, ఇటలీ ప్రధానమంత్రి చాలా మెతకవాడని, అమెరికా విదేశాంగ కార్యదర్శి డీన్ రస్క్‌కు ఏమీ తెలియదని, ఆ ఇంటర్వ్యూలో ఫిరా అన్నట్లు ప్రకటించారు. పైగా ఆ ఇంటర్వ్యూ, ఫాన్‌ఫానీ ఇంట్లో జరిగిందని అందరికీ తెలిసిపోయింది. అందువల్ల ఫాన్‌ఫానీ తన పదవికి రాజీనామా ఇచ్చారు. తన రాజీనామాను ఉపసంహరించుకొనే ప్రసక్తి లేదని ఫాన్‌ఫానీ చెప్పారు.

దోపిడీలకు గురియైన దుకాణాలకు ప్రభుత్వ సహాయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నిజామాబాద్, డిసెంబర్ 29

కొంతకాలం క్రిందట నిజామాబాద్‌లో జరిగిన కల్లోలాలలో నష్టపోయిన వారికి రెవిన్యూ అధికారులు యీనెల 27వ తేదీన 3500 రూపాయలను పంచిపెట్టారు. ఈ కల్లోలాలలో గుడిసెల తగులపెట్ట బడిన వారికి కంబళ్లు పంచిపెడుతున్నారు దోపిడీలు చేయబడిన దుకాణాలలో భీమాచేయబడిన దుకాణాలకు ప్రభుత్వ సహాయం ఇవ్వలేదు.

శంకర కురూప్ గ్రంథానికి లక్ష రూపాయల బహుమతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 (పి. టి. ఐ)

ప్రముఖ మలయాళకవి శ్రీ జి. శంకరకురూప్ వ్రాసిన పద్య కావ్యం "ఒడక్కుఝల్" కు, సాంస్కృతికసంస్థ భారతీయ జ్ఞానపీఠం, ఏటా ఉత్తమ సాహిత్య గ్రంథానికి ఇచ్చే బహుమతి లక్షరూపాయలు ఈయేడు లభించింది.

జ్ఞానపీఠం అధ్యక్షురాలు శ్రీమతి రామజైన్ నేడు ఇక్కడ ఈ విషయం ప్రకటించారు.

ప్రాచీన భారతీయ లిఖితగ్రంథాలు ప్రకటించడానికి భారతీయ భాషలలో కృషిచేసే సమకాలీన రచయితల సృజనాత్మక శక్తిని పోత్సహించడానికి శ్రీ శాంతిప్రసాద్ జైన్ 1944లో జ్ఞానపీఠం నెలకొల్పారు. ఈ సంస్థ రెండు సంవత్సరాలకొకసారి భారతీయ భాషలలో ఉత్తమ సాహిత్య కృషికి ఏటా లక్షరూపాయలు బహుమతిని ఏర్పాటుచేసింది.

శ్రీశంకరకురుప్ వ్రాసిన "ఒడక్కుఝల్" (వేణువు), నాలుగు గ్రంథాలలో ఉత్తమమైన గ్రంథంగా నిర్ణయించబడింది. మిగతా మూడు గ్రంథాలు: అగ్నివీణే (బెంగాలి పద్యకావ్యం) "వేయి పడగలు" (తెలుగు నవల) "మన్ కుటిమ్మ కగ్గ" (కన్నడ పద్యకావ్యం).

"ఒడక్కుఝల్" 1950వ సంవత్సరంలో ప్రకటించిన పద్య సంకలనగ్రంథం మలయాళ సాహిత్యంలో ఉత్తమ కవుల రచనలనుండి సంతరించిన కావ్యఖండికలు ఈ గ్రంథంలో ఉన్నాయి.

1964-65లో ప్రచురణ అయిన హిందీ గ్రంథాల ప్రదర్శన

న్యూఢిల్లీ, డిసెంబర్ 29

1964-65లో ప్రచురింపబడిన హిందీ గ్రంథాల ప్రదర్శనం ఒకటి జాతీయ గ్రంథ ప్రచురణ సంస్థ (నేషనల్ బుక్ ట్రస్టు ఆఫ్ ఇండియా) నిర్వహించనున్నది. ఈ ప్రదర్శనం 1966 ఫిబ్రవరి చివరలో లక్నోలో ప్రారంభమౌతుంది. ఇందునిమిత్తం హిందీ ప్రచురణ కర్తలను గ్రంథాలను పంపవల్సిందిగా ఆ సంస్థ కోరింది. మొత్తం 5,000 హిందీ గ్రంథాలు ఎన్నికచేసి ఆ ప్రదర్శనంలో పెడతారు.

దేశంలో హిందీ గ్రంథాల ప్రచురణ పంపిణీలకు సంబంధించిన సమస్యలను చర్చించడానికి యిదే సందర్భంలో ఒక గోష్ఠిని కూడ నిర్వహిస్తారు.

రక్షణ నిధికి విరాళం

పిర్యాదు, డిసెంబర్ 29

జాన్పాడ్ తాలూకా పిర్యాదు. జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు దేశ రక్షణ నిధికి తమ రూపాయల 50 పైసలను ముఖ్యమంత్రికి మనియార్డరు ద్వారా పంపించారు.

ఎన్. టి. రామారావు రక్షణ నిధి కమిటీకి లభించిన బంగారాన్ని రెవెన్యూ మంత్రి రామచంద్రారెడ్డి స్టేట్ బ్యాంకులో ఇచ్చివేసినప్పటి ఫొటో

నాలుగు పశ్చిమరాష్ట్రాల పట్టణాలలో చట్టబద్ధమైన రేషనింగ్ అమలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 (పి.టి.ఐ)

మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ మహారాష్ట్రలలో ఆహార పరిస్థితిపై నేడిక్కడ అత్యున్నత స్థాయిలో పరిశీలన జరిగినది. ప్రధాని ఆ యా రాష్ట్రాల ముఖ్య మంత్రులు కేంద్ర ఆహార మంత్రి పాల్గొన్నారు.

ఈ నాలుగు రాష్ట్రాలు తమ రాష్ట్రాలలోని పట్టణాలలో రేషనింగ్ ప్రవేశపెట్టాలని నిర్ణయించారు.

వచ్చే రెండు నెలల కాలంలో రేషనింగ్ అమలు జరిపేటట్టు ముఖ్య మంత్రులను కేంద్ర ఆహార మంత్రి ఒప్పించారు.

ఈ రాష్ట్రాలకు గోధుమ కోటా పెంచించడానికి అంగీకరించినట్టు సుబ్రహ్మణ్యం చెల్లడించారు.

తూర్పు పశ్చిమ జర్మనీల విలీనీకరణ తథ్యం

వాణిజ్య ప్రతినిధివర్గం

సాంస్కృతిక సలహాదారుసూచన

హైదరాబాదు, డిసెంబరు 29 (పిటిఐ)

తూర్పు పశ్చిమ జర్మనీల విలీనీకరణను లక్షించి జర్మనీ పెక్కు పర్యాయాలు శతాధికమైన సంఖ్యలో ప్రతిపాదనలు చేసిందని భారత దేశంలో జర్మని వాణిజ్య ప్రతినిధివర్గంబాలూకు, సాంస్కృతికశాఖ సలహాదారు బి. ఘయస్‌కి నేడు ఇక్కడ చెప్పారు.

డెయిలీ మిలాప్ సంపాదకుడు శ్రీ యుద్ధవీర్ ఏర్పాటు చేసిన విందు సందర్భంలో ఘయస్‌కి, పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, తూర్పు పశ్చిమ జర్మనీలమధ్య సైద్ధాంతిక విభేదాలు ఉన్నప్పటికి ఉభయ జర్మనీలు ఏకం కావచ్చునన్నారు. విదేశాంగ విధానం సంస్కృతి, రవాణా మొదలైన రంగాలకు ఒకే యాజమాన్యాధికారం వుండవచ్చునని ఆయన చెప్పారు. క్రమేపి దశల వారీగా విలీనీకరణను ప్రజలు అభిమతం ప్రకారం ఎన్నికల విధానం ద్వారా పూర్తి చేయవచ్చును.

ఇండియా, జర్మనీ దేశాలమధ్య వాణిజ్యం అభివృద్ధి చెందుతున్నందుకు ఆయన సంతృప్తిని వెల్లడించారు. రెండు దేశాల మధ్య వాణిజ్య సాంస్కృతిక రంగాలలో నిన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికి తూర్పు జర్మనీతో దౌత్య సంబంధాలు ఏర్పాటు కానందుకు ఆయన విచారం వెలిబుచ్చారు.

జనసంఘం ఎందుకు ఏర్పడింది?

హైదరాబాద్, డిసెంబర్ 29 యు.ఎన్.ఐ

జనసంఘం ఎలా పుట్టిందో ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీ బచ్‌రాజ్ వ్యాస్ నేడిక్కడ వివరించారు. "దేశవిభజన జరుగడానికి ముందు కాంగ్రెస్ ముస్లింలీగ్ నాయకులు ఒకటిగా తంత్రానుకున్నారు. పాకిస్తాన్‌లో ముస్లింలు హిందువులపై దాడిచేస్తే భారతసైన్యం పాకిస్తాన్‌లోని హిందువులను రక్షించడానికి వెళ్లుతుంది. పాక్ సైన్యం మౌనంవహిస్తుందంటే ఇండియాలో హిందువులు ముస్లింలపై దాడులు జరిపితే పాక్ సైన్యాలు వచ్చి రక్షిస్తాయి. ప్రధాని నెహ్రూ ఇచ్చిన హామీపై శ్యామప్రసాద్ ముఖర్జీ ఇష్టంలేకున్నా విభజనకు అంగీకరించారు. కాని తరువాత ఆ హామీ బంగ్లాదేశం బయటపడిన తరువాత ఆయన మంత్రిపదవికి రాజీనామా పెట్టి జనసంఘం ఏర్పాటు చేసారు.

జి. సంజీవరెడ్డికి కేంద్ర కమిటీ సభ్యత్వం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 29

ఎ. ఐ. సి. సి. (ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డిని పరిశ్రమల, సరఫరా మంత్రిత్వశాఖకు చెందిన అభివృద్ధి మండలి సభ్యుడుగా కేంద్ర ప్రభుత్వం నియమించినది.

పాటిల్ ఉవాచ!

బొంబాయి, డిసెంబర్ 29 (యు.ఎన్.ఐ)

కాశ్మీర్‌లోని ముస్లింలు పాకిస్తానీయులలోవారని, ఇండియాలో ఉండటం వారికి బాధగా ఉందని పాకిస్తాన్ భావిస్తున్నట్టయితే వారిని తీసుకుపోవచ్చునని రైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ అన్నారు. కాని ఇండియాలో అంతర్భాగమైన కాశ్మీర్‌ను మాత్రంవారు తీసుకోడానికి యత్నించవద్దన్నారు.

"భగవంతునితోసం మీకు చరిత్ర నేది ఏదైనా ఉంటేదాన్ని మీరే ఉంచుకోండి కాని భూగోళానికి సంబంధించి నంతవరకు ఇండియాలో కాశ్మీర్ కలయిక తిరుగులేనిది" అని పాటిల్ అన్నారు.

అగ్ని ప్రమాదంలో 13 పూరిళ్లు దగ్ధం: ఒక స్త్రీకి గాయాలు

తెనాలి డిసెంబరు 29 (పి.టి.ఐ)

ఈ నెల 26న స్థానిక నందులపేటలోని కవిరాజ్ పార్కు సమీపాన వంకవించిన అగ్నిప్రమాదంలో 13 పూరిళ్లు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో దగ్ధమైన ఇళ్లు నలుగురు పోలీసు కానిస్టేబిళ్ళకు ఒక వైర్ మన్‌కు చెందినవి. అగ్ని ప్రమాదంలో వైర్ భార్యచేతులు కాలి గాయపడ్డది.

అగ్ని ప్రమాదంలో జరిగినట్టు వార్త అందగానే అగ్నిమాపక కేంద్రం అధికారి శ్రీ డి.ఎస్. రామచంద్రారావు సిబ్బందితో సహా సంఘటన జరిగిన స్థలానికి వెళ్ళి రెండు గంటలలో మంటలను ఆర్పి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

ఆహారం కోసం విదేశాలపై ఆధారపడటం తగదు

లయన్స్‌క్లబ్ సమావేశంలో ఓ.పుల్లారెడ్డి హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్ 29

లయన్స్ క్లబ్ ప్రాంతీయ సమావేశ సందర్భంలో నేడు ఇక్కడ రక్షణ, ఆహార సమస్యలపై సదస్సును శ్రీ ఓ. పుల్లారెడ్డి ప్రారంభం చేశారు.

దేశంలో 1947సంవత్సరానికిముందు ఆహార సమస్య లేనేలేదు. ఆ రోజుల్లో బర్మా నుండి మాత్రం కొంతబియ్యాన్ని భారత దేశం దిగుమతి చేసుకుండేది. స్వాతంత్ర్యం సంప్రాప్తించిన తర్వాత, ముఖ్యంగా 1960 సంవత్సరంలో విదేశాల నుండి ఆహార ధాన్యాలనుదిగుమతి చేసికోటానికి కోట్ల కొలది రూపాయలు ప్రభుత్వం వ్యయం చేసిందని శ్రీ పుల్లారెడ్డి అన్నారు.

మన ఆహారధాన్యాల కొరతను తీర్చుకోవటానికి రానురాను ఎక్కువగా అమెరికామీద ఆధారపడటం, ప్రజలలో నిరుత్సాహం కలిగిస్తోంది. ఎంతత్వరగా ఆహారధాన్యాల విషయంలో ఇండియా స్వయంప మృద్ధిత్వం సంపాదిస్తే అంత మంచిదని శ్రీపుల్లారెడ్డి ఉద్ఘాటించారు.

జనాభా పెరుగుదలకూడా, దేశంలోని ఆహారసమస్యను మరింత జటిలం చేస్తున్నది. ఈ శతాబ్దం చివరిరోజుల్లో ప్రపంచ జనాభా ఇప్పటికంటె 7,000 మిలియన్లు అధికమై, ప్రజలు నివసించటానికికూడా చోటుదొరకని పరిస్థితి వర్ధదవచ్చును. లయన్స్‌క్లబ్ సభ్యులు ఈ విషయాలను ప్రచారంచేసి, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగేట్లు చూడాలని శ్రీ పుల్లారెడ్డి ఉద్ఘాటించారు.

భూ సంస్కరణ చట్టాలు భూస్వాములలో నిరుత్సాహం కలిగించాయేగాని, ప్రజలకు అంతగా ఉపయోగించ లేకపోయాయి. ప్రజానీకానికి నిజంగా ఉపయోగపడేట్లు భూసంస్కరణలను, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు సత్వరమే ప్రవేశపెట్టాలని శ్రీ పుల్లారెడ్డి సూచించారు.

ఆహార ధాన్యాల ఉత్పత్తి పెంచటానికి, వాణిజ్యపైరుల విస్తీర్ణం తగ్గించాలని కొందరుచేస్తున్న సూచనలను తీవ్రంగా ఖండిస్తూ ఆలాచేయటం విచారకరమని శ్రీ పుల్లారెడ్డి అన్నారు. ఆలాచేస్తే పరిశ్రమలు మెనకబడిపోతాయి. ప్రస్తుత అంచనాల ప్రకారం దేశంలో ఉత్పత్తిఅయ్యే ఆహార ధాన్యాలలో 8 శాతం మాత్రమే మనకు కొరత పడుతున్నది. ధాన్య వినాశ హేతువులైన ఎలుకలు, పందికొక్కులు, చీడపురుగులు మొదలైనవాటి నిర్మూలనకు ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకొంటే, ఆహారధాన్యాలకొరత బాలవరకు తగ్గిపోతుంది. రసాయనిక ఎరువులను క్రమంగా వినియోగిస్తే ఉత్పత్తి పెరుగుదలకు అవకాశ మేర్పడుతుందని శ్రీ పుల్లారెడ్డి చెప్పారు.

దేశంలో రసాయనిక ఎరువుల కర్మాగారాలను అధికంగా స్థాపించి, మంచివి త్తనాలను సరఫరాచేసి, నీటి వనరులను అభివృద్ధి చేస్తే, ఆహార ధాన్యాల పుష్కలత్వం పెరుగుతుంది. వ్యవసాయదారులకు, సత్వర పరుపాయాలు కల్పించి, ప్రభుత్వ నియమావళి అడ్డు రాకుండాచేసి, గ్రామీణ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తిని విరివిగా సరఫరాచేయటవలన కూడా అధికాహారోత్పత్తికి దోహదంచేసినట్లవుతుందని శ్రీ పుల్లారెడ్డి అన్నారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయం కొత్త పథకం

న్యూఢిల్లీ డిసెంబర్ 29

కళాశాలలోని మేధావంతులైన విద్యార్థులను ఎంచుకొని విద్యా ధ్యయనంతో పాటు మేనేజ్‌మెంటుకు సంబంధించిన వివిధ విషయాలలో శిక్షణయివ్వడానికి ఢిల్లీ విశ్వవిద్యాలయంశాఖకు ఉపాధి సమాచార, సహాయక కార్యాలయం ఒక పథకాన్ని సిద్ధంచేసింది. ఈవేళ ఒకటవ తేదీన కార్యాలయం మేధావంతుల వ్యవస్థ ఒకటి ఏర్పాటు చేసింది. ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన అన్ని కళాశాలలనుంచి 50మంది విద్యార్థులను ఎంచుకలని, యిందులో చేర్చారు. 1966 అక్టోబరు 1వ తేదీనాటికి24ఏళ్ల వయస్సు నిండకుండా, బి.ఏ., బి.కా., బి.యస్.సి యం.ఏ., యం.యస్.సి., యం.కాం. మూడవ సంవత్సరం కోర్సు చదువుతున్న వారిలో నుంచి వైశిక్ మందిని ఎంచుకున్నారు.

అంగబలం మేనేజిమెంటు, అకౌంట్లు గణాంక సమాచారం, ఇంటర్వ్యూలకు తయారు చేయడం. ఆఫీసులో పాటించవల్సిన మర్యాదలు మొదలైన వాటిని గురించి ఈ విద్యార్థులకువారానికి రెండు పార్టు ప్రసంగాల ద్వారా శిక్షణ యిస్తారు.

బొలారంహైస్కూలులో సైన్సు ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, డిసెంబర్ 29

బొలారంలోని జిల్లాపరిషత్తు మల్టీ పర్పస్ హైస్కూలులో జిల్లా స్థాయిలో ఏర్పాటైన సైన్సుఎగ్జిబిషన్‌కు హైదరాబాద్ జిల్లాకలెక్టరు శ్రీ కె. వాసుదేవ రావు నేడు ప్రారంభోత్సవంచేసారు. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ యం. బోజ్‌రెడ్డి విద్యావిషయక కార్యకలాపాలపట్ల అత్యంత శ్రద్ధాశక్తులుచూపుతున్నందుకు కలెక్టర్ శ్రీ వాసుదేవ రావు ఆయనను అభినందించారు. అంతకు ముందు జిల్లా విద్యాధికారి శ్రీమతి ఎస్. జాన్ నివేదికను చదివారు.

స్కూలుహెడ్మాస్టరు శ్రీ సుబ్రహ్మణ్యం హైదరాబాదు జిల్లాకలెక్టర్‌కు, అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ సాల్ వందనసమర్పణ చేశారు.

బొలారం మల్టీ పర్పస్ హైస్కూలు, సెయింట్ జాన్సు హైస్కూలు. మడ్‌ఫోర్ట్‌లోని జిల్లాపరిషత్ హైస్కూళ్ళకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులు తయారుచేసిన వస్తువులను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శనకుంచారు.

ఈ ప్రదర్శనాన్ని పెక్కుమంది తిలకించారు.

భువనగిరిలో రైఫిల్ శిక్షణ కేంద్రం

భువనగిరి, డిసెంబర్ 29

భువనగిరిలో ఇటీవల పౌర రైఫిల్ శిక్షణ కేంద్రం నిర్వహించబడినది. స్థానిక 35 మంది పౌరులకు శిక్షణ ఇచ్చారు.

కంకల్‌లో గ్రామసభ

వర్గి, డిసెంబర్ 29

వర్గి తాలుకా, కంకల్ గ్రామ స్థానిక సర్పంచు శ్రీ నారాయణరెడ్డి అధ్యక్షతమున జరిగిన గ్రామసభ సమావేశములో పంచాయతీ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. రాజీవరెడ్డి, పంచాయతీ సంవత్సరపు ఆయ-వ్యయ అంచనాలు తెలుపగా, వాటినిసభ్యులు ఆమోదించారు.

రేపే విడుదల!
అసమానమైన అపరాధ పరిశోధక చిత్రం
గీతాంజలి వారి
ఫరార్

ప్యాలెస్
హైదరాబాద్
మనోహర్
సికిందరాబాద్
రోజు: 12-30, 3-30, 6-30, 9-30

సక్రమంగా బ్రష్‌తో తోముకుంటే
ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు
పనుచిగుళ్ల బాధలను
దంత క్షయమును నిలుపును

మిగుళ్ల బాధలను దంతక్షయమును నివారించటంలో ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు సాటిలేని అద్భుతమైన పరిణామను గూర్చి ఎన్ని పెద్దా అనేవేరం లేకుండా అతిశయోక్తిగా చేసిన ప్రకటనలు తెలుపున్నయో తడవండి.

"ఫోర్‌హాన్స్ టూత్ పేస్టును, ఫోర్‌హాన్స్ టూత్ బ్రష్‌ను సక్రమంగా ఉపయోగించి ఒకరిని చేసి, అద్భుతకరమైన ఫలితాలే కాకుండా ఇతరులకు ఫోర్‌హాన్స్ టూత్ బ్రష్ సహాయంతో ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు చేసి శోభనోపకరణమైనదనుచు పెక్కు వస్తువులనుండి వారెలాంటి కంటిరోగములు కలిగించలేదని.
ఎస్. ఆర్. ఏ శేషాచారి

"విలువకరమైన మీ ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు అత్యంత తృప్తికరంగా వాడుకున్న వస్తువులను సిద్ధంచేసినందుకు మీకు నా తోటి ఆనందంగా వుంది. ఇప్పుడు మా ఇంట్లోపాలీ ఫోర్‌హాన్స్ పైనే ఆధారపడి వున్నాము.
ఎస్. ఆర్. రావు

* ఈ ప్రశంసా పత్రాలను తెప్పించి పేపర్స్ అండ్ కంపెనీ వారి యే కార్యాలయములోనైనా చూడ వచ్చును.

ఫోర్‌హాన్స్-ఒక దంతవైద్యునిచే సృష్టించ బడిన టూత్ పేస్టు

పరిపక్వమైన పంటి జాగ్రతలకోసం ప్రతి రాత్రి, ప్రతిరోజు ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టును, ఫోర్‌హాన్స్ డబుల్-సైజు టూత్ బ్రష్‌ను వాడండి...మరియు మీ దంతవైద్యుని వద్దకు వియమానుసారము వెళ్లండి.

ఉచితం! "నవ్వు, ఇగుళ్లను గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అనే రంగుగల చిన్న పుస్తకం ఇంగ్లీషు తెలుగు భాషల్లో లభిస్తున్న యీ చిన్న పుస్తకము కావలసినయెడల యీ కూపనును 10 పైసల రసీదులతో పాటు (రసీదు